27/10/56

GOLKONDA PATHIKA
Hyderabad : Dn.

సంపుటి 9 ... సంచిక 257
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... శనివారం
27 — 10 — 1956

తెలంగాణాజాతీయ దిన పత్రిక

Estd 1925 Reg H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

వివిధరకముల
బియ్యము & కిరాణా దినుసులు
సరసమైన ధరలకు దొరుకును.
నమ్మకమైన రకములు.
దయచేయండి:
అమృత్ స్టోర్స్
స్టేషన్‌రోడ్ కాచిగూడ
ఫోన్. 2736, హైద్రాబాద్- (వ)

ఆంధ్రప్రదేశ్‌లో 14గురు మంత్రులుంటారని సంజీవరెడ్డి వెల్లడి

28 నాటికి చేరకపోతే కొత్తవారి నియామకం

నమ్మెదార్లు సత్యాగ్రహమే తలపెడితే తీవ్రచర్యలు తప్పవని హెచ్చరిక

హైద్రాబాద్, అక్టోబరు 26

గత 21 దినాలుగా నగరంలో నమ్మెను ప్రోత్సహించి నడిపిస్తున్న స్టేట్ రుజ్గార్ సంఘం వారు యిప్పుడు కొత్తగా తలపెట్టినటువంటి సత్యాగ్రహంపట్ల హైద్రాబాదు ప్రభుత్వం తీవ్ర చర్యలకు దిగుతోందనికి నిశ్చయించింది.

ఆంధ్రరాష్ట్రదేశ్ అవతరణోత్సవానికి వస్తున్న ప్రధాని నెహ్రూకుండు రుజ్గార్ సంఘం ప్రదర్శనలు చేయదలిచినట్లు వార్తలు తెలిసి ప్రభుత్వం యీనిర్ణయానికి వచ్చింది. ఇటువంటి ప్రదర్శనలను సుర్యాదగల ప్రభుత్వము సహించదంటూ అవసరమైన చర్యలన్నీ తీసుకోబడుతాయని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

అక్టోబరు 28 నాటికి నమ్మెదార్లు మళ్లీ తమతమ పనుల్లోకి చేరకపోతే ప్రభుత్వం యిక తప్పనిసరిగా కొత్తవారిని నియమించుకోవలసివస్తుందని అప్పుడు పనుల్లోకి చేరే నమ్మెదార్లకు ప్రభుత్వం సానుభూతి కరంగా [illegible] అయన అన్నారు.

డి-డబ్ల్యు-డి- పరిధిలోని స్టేట్ సబార్డినేట్ ఇంజనీర్ సర్వీసు ప్రతినిధి ప్రకటనచేస్తూ ఈ ప్రకటన నచూరించబడిన రెండురోజులలోపల నమ్మె చేస్తున్న కార్మికులు తమ పని లో చేరకుంటే వారి సర్వీసులన్నిరద్దు చేసి అస్థానాలనుభర్తీచేయడం జరుగుతుందని హెచ్చరించారు.

కొత్తరకం సత్యాగ్రహం

ముఖ్యమంత్రి, తదితర మంత్రుల అధికారులన్నీ స్త్రీకార్మికులు అటకాయించే కొత్తరకం సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి నమ్మె చేస్తున్న రాష్ట్రరుజ్గార్ సంఘం నిర్ణయించిందని శ్రీజి-రాజారాం, ఎం-ఎల్-ఏ నేడు ప్రకటించాడు.

కార్మికుల అభ్యర్థనల్ని తీర్చి, ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవం, దీపావళిఉత్సవాలలో వారు పాల్గొనే అవకాశాన్ని కల్పించవలసిందిగా శ్రీ బి-ఎస్- మహదేవ్‌సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈప్రకటనలో ఈవిషయమై క్లిష్టపరిస్థితి ఏర్పడింది.

బుడాపెస్టులో కాల్పులు

అనేక వందల మంది మరణం

లండన్, అక్టో 26

సోవియట్ సైన్యం నేడు బుడాపెస్టులోని పార్లమెంటు స్క్వేర్‌లో చేరిన వేలాది ప్రజలపై జరిపిన కాల్పులకు అనేక వందలమంది చనిపోయినట్లు నేడు బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటించాడు.

బుడాపెస్టులో నేటి రాత్రి పరిస్థితి ప్రశాంతంగా ఉన్నా ఇతరకేంద్రములలో కలతలున్నవని ఆ ప్రతినిధి అన్నాడు.

బుడాపెస్టులో కొట్లాటలు

గతరాత్రి కర్ఫ్యూ ఉల్లంఘన

లక్నో, అక్టోబర్ 26

బుడాపెస్టులో గతరాత్రి కర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించి అనేక మంది కట్లు జట్లుగా రోడ్లమీదకు వచ్చి సంఖల సమరంలో పాల్గొన్నారు.

నగరంలో చాలాచోట్ల ఇటువంటి కొట్లాటలు సాగినట్లు తెలిసింది.

హంగేరీ విప్లవం కొంత అణచబడినప్పటికీ మళ్లీ నిన్న రాత్రి యీ కొట్లాటలు ప్రారంభం కావడంవల్ల పలువురు చనిపోయారనీ, చాలామంది గాయపడ్డారనీ కూడా వియన్నాకు వార్తలందాయి.

రాత్రి కొట్లాటలు జరిగినా మళ్ళీ ఉదయం చాలామందివర్కర్లు ఫ్యాక్టరీలకు వెళ్ళారట, చాలదుకాణాలు తెరిచారట కూడా.

ఈ మధ్యాహ్నం బుడాపెస్టు నగరంలో కొట్లాటలు ప్రారంభమై సాయంత్రంవరకూ సాగాయి.

ఇమ్రేనాగే తన మంత్రివర్గాన్ని పునః ఏర్పాటు చేస్తానని ప్రకటన చేశాడు.

స్టేట్ బ్యాంక్ పేరు మార్పు

భిడె అధ్యక్షుడుగా నూతన డైరెక్టర్ల నియామకం

హైద్రాబాద్, అక్టోబర్ 26

1956 అక్టోబర్ 22 నుండి హుయిద్రాబాద్ స్టేట్ బ్యాంక్ పేరు, నియమావళి మార్చబడింది. ఇప్పుడు దానిపేరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హుయిద్రాబాద్. ఈ బ్యాంక్ పెట్టుబడి మొత్తం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందుతుంది. అయితే ఈ బ్యాంక్ వాణిజ్యబ్యాంకింగ్ వ్యాపారాన్ని కొనసాగిస్తుంది. జిల్లాకాలూకా కార్యాలయాలలో గల తన బ్రాంచీల ద్వారా రిజర్వు బ్యాంక్ ఏజంటుగా ట్రెజరీ వ్యవహారాల్ని చూస్తుంది.

ఈ బ్యాంక్‌పై రిజర్వుబ్యాంక్‌కు పూర్తి అధికారాలు ఉంటాయి. ఈ బ్యాంక్ తొలిడైరెక్టర్లుపీరు. భారత ప్రభుత్వ ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం.ఆర్. భిడె, అధ్యక్షుడు, ఎన్ డి. నంగియా, పన్నాలాల్ పిట్టి, టి. ఎం. జగిత్యాని, ఎన్. ఎస్. రాఘవన్, బల్వంతసింగ్ (మేనేజింగ్ డైరెక్టర్).

శ్రీ నరోత్తమరెడ్డి

యూనివర్సిటీ కౌన్సిల్‌కు ఎన్నిక

హైద్రాబాద్, అక్టో 26

గోలకొండపత్రికానాంపాదకులు, ఆంధ్రసారస్వత పరిషత్తు అధ్యక్షులు నగు శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి, ఎం.ఏ. సెనెట్ నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ కౌన్సిలుకు ఎన్నుకోబడినారు. శ్రీ వాసుదేవ నాయక్ కూడ కౌన్సిలుకు ఎన్నుకోబడినారు.

అధిష్ఠానవర్గంతో చర్చల పరిసమాప్తి

స్పీకర్‌పదవి తెలంగాణ వారికే లభించ గలదట

న్యూఢిల్లీ, అక్టో 26

ఆంధ్ర ముఖ్యమంత్రి కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి కానున్న శ్రీ ఎస్. నిజలింగప్ప గారలు తమ రాష్ట్రాల నూతనమంత్రివర్గాల నిర్మాణం విషయమై కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో నేడు చర్చల్నిముగించుకొన్నారు.

పార్లమెంటరీబోర్డు సమావేశంలో పాల్గొని బయటకు వచ్చిన శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో ముచ్చటిస్తూ తన మంత్రివర్గంలో 14గురు సభ్యులుంటారని సూచించారు.

తమ మంత్రివర్గాల స్వరూపాల విషయమై శ్రీ సంజీవరెడ్డి, నిజలింగప్ప గారలు చేసిన సూచనలను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేటి సాయంత్రం సమావేశమైనప్పుడు పరిశీలించింది.

శ్రీ సంజీవరెడ్డి, నిజలింగప్ప గారలు ప్రత్యేకంగా ఆ తరువాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీఢేబర్, ప్రధాన కార్యదర్శి శ్రీ మాథుర్ నాయర్‌ను కలసి మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో 14గురు మంత్రులు ఉంటారని తెలుస్తున్నది- తనమంత్రివర్గంలో 12మంది 15గురు సభ్యులుండాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారట- పెద్దమంత్రి పదవులు కూడవని అధిష్ఠానవర్గం పేర్కొన్నదట-

యు-యన్-ఐ-విలేఖరియింకాయిలా ప్రాస్తుతాన్నాడు: ఆంధ్రరాష్ట్రప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీగోపాలరెడ్డి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఉంటారనీ, ప్రస్తుత ఆంధ్రమంత్రులలో కొందరు కూడ అదను ఉంటారని యిప్పుడు స్పష్టపడింది- ఆంధ్రరాష్ట్రంలో విలీనంకానున్న తెలంగాణ ప్రాంతానికి మంత్రివర్గంలో 40శాతి ప్రాతిధ్యం యివ్వబడుతుంది- స్పీకర్ పదవికూడ తెలంగాణవారికి లభిస్తుంది."

గోపాలరెడ్డి మంత్రివర్గం రాజీనామా

కర్నూలు, అక్టో 26

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి 8 మంది సభ్యులుగల తన మంత్రివర్గ రాజీనామాను నేడు గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేదీకి సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకుడుగా ఎన్నుకోబడిన శ్రీ నీలం సంజీవరెడ్డిని పిలిచి నూతన మంత్రివర్గాన్ని యేర్పాటు చేయాలనికోరవలసిందిగా శ్రీ గోపాలరెడ్డి గవర్నర్‌కు సలహాయిచ్చారు.

అక్టోబర్ 31 వరకూ అధికారంలో ఉండవలసిందిగా శ్రీ గోపాలరెడ్డిని గవర్నర్ కోరారు.

శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గం 19 సెలలుగా అధికారంలోఉంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారానికి వచ్చిన మంత్రివర్గాలలో ఇది రెండవది. తొలి ఆంధ్ర మంత్రివర్గానికి శ్రీ టంగుటూరి ప్రకాశం నాయకత్వం వహించారు. ఒక 13మాసాల అనంతరం ఆప్రభుత్వం పడిపోవడముతో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబడింది, ఆతరువాత జనరల్ ఎన్నికలు జరిగినవి. ఎన్నికల అనంతరం 1955 మార్చి 28 న ప్రస్తుత మంత్రివర్గం ఏర్పడింది. అందు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ నీలంసంజీవరెడ్డి, కళా వెంకటరావు, కల్లూరి చంద్రమౌళి, గౌతులచ్చన్న, కందుల ఓబులరెడ్డి, చామోదరం సంజీవయ్య ఎ-బి- నాగేశ్వరరావు గారలు సభ్యులుగా ఉన్నారు.

గత 21వతేదీన ప్రస్తుత డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నవంబరు 1నుండి ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుడుగా ఎన్నికైనందున ప్రస్తుత మంత్రివర్గరాజీనామా అవసరమైంది.

ముఖ్యమంత్రిపదవిని విరమిస్తున్న శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అవిభక్త కుటుంబీకుడు, ఆంధ్ర రాష్ట్రాలలో మొత్తం 105 మాసాలపాటు మంత్రిగా పనిచేశారు. 1952 లో జరిగిన జనరల్ ఎన్నికలలో ఓడిపోవడంవల్ల 1955 లో జరిగిన జనరల్ ఎన్నికల వరకూ ఆయన మంత్రి పదవిని వీడవలసి వచ్చింది.

లండన్-ఢిల్లీ రేడియో టెలిఫోన్ సర్వీసు ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 26

ఢిల్లీనుండి న్యూయార్కుకు రేడియో టెలిఫోన్ సర్వీసును ప్రారంభించిన ఒకరోజు తరువాత నేడు ఢిల్లీనుండి లండన్‌కు రేడియో టెలిఫోన్ సర్క్యూట్ ప్రారంభించబడింది.

కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం, బ్రిటిష్ పోస్టు మాస్టర్ జనరల్ డా॥ డా॥ చార్లస్ హిల్‌తో సంభాషించడంతో ఈసర్వీసు ప్రారంభించబడింది. ఈసర్వీసు ఉభయదేశాల మధ్య సంబంధాల్ని మరింత దృఢతరంచేయగలదనే ఆశ భావాన్ని జగజీవన్‌రాం వెలిబుచ్చారు.

ఆట్లీ దంపతుల జైపూర్ రాక

జైపూర్, అక్టో 26

ఆట్లీ దంపతులు కేంద్రమంత్రి శ్రీ కృష్ణమీనన్‌తో పాటు యీ ఉదయం 9-40 లకు జయపూర్ రాగా (రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియాకూడా వారితో ఢిల్లీనుండి వచ్చారు) రాజస్థాన్ రాజప్రముఖ్ యితర ఉన్నతాధికారులు ఘనస్వాగత మిచ్చారు.

నగరంలోని చారిత్రక ప్రదేశాలన్నింటినీ సందర్శించి వారు రేపు ఢిల్లీ వెళ్తారు.

రాష్ట్ర కేంద్రగ్రంథాలయం

28వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు స్టేట్ లైబ్రరీ కౌన్సిలుకు ప్రారంభోత్సవం జరుపుతారు-

ఎన్నికలు పాలున్న యిప్పటికీ కాంగ్రెసే ప్రముఖ పక్షం

ప్రజాసేవకై దాన్ని సరియైన పరికరంగా రూపొందించాలని నెహ్రూ విజ్ఞప్తి

అలహాబాద్, అక్టో 26

నేడిక్కడికి వచ్చిన ప్రధాని నెహ్రూ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఎన్ని లోపాలున్నా కాంగ్రెసు యిప్పటికీ ప్రజలకు మంచి చేయగల ప్రముఖపార్టీ అని అన్నారు. నేడు జరుగుతున్న మార్పుల్ని గుర్తించి కాంగ్రెసును ప్రజాసేవచేసే ప్రముఖసంస్థగా రూపొందించవలసిందిగా ఆయన దేశంలోని కాంగ్రెసు వాదులందరికీ విజ్ఞప్తి చేశారు.

పంచవర్షప్రణాళికల అమలు

ప్రజలు సహకరించాలని నెహ్రూ విజ్ఞప్తి

అలహాబాద్, అక్టోబర్ 26

ప్రధాని నెహ్రూ నేడిక్కడనుండి పొఖారీకు 32 మైళ్ళ దూరంలో గల పొనలో ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పంచవర్ష ప్రణాళికలోని అన్నిఅంశాలనూ పరిశీలించి, అవగాహనచేసుకొని వాటిని జయప్రదంగా అమలు జరపడంలో సహకరించవలసిందిగా ప్రజలకువిజ్ఞప్తి చేశారు-

ప్రధాని నెహ్రూకు ఆ గ్రామంలో అనేక వేలమంది ప్రజలు ఘనస్వాగతమిచ్చారు-

ఒక వ్యక్తి కృషివల్లగాక ప్రజలందరికృషితో స్వాతంత్ర్యం వచ్చిందని ఆయనన్నారు- దేశంలో ధనికులు, బీదలమధ్య వ్యత్యాసం ఉండరాదనీ, అందరూ తమ ఆశయాల్ని సాకారపర్చడంలో సహకరించాలనీ ఆయన అన్నారు-

శ్రీ శ్రీ ప్రకాశ

డిసెంబర్ మొదటివారంలో బొంబాయి గవర్నర్‌గా పదవీ స్వీకారం

కోయంబత్తూరు, అక్టోబర్ 26

ప్రస్తుత మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ డిసెంబరు మొదటివారంలో బొంబాయి గవర్నర్‌గా పదవీస్వీకారం చేస్తారు.

మద్రాసు రాష్ట్రంలో అనేక ముఖ్యమైన కార్యక్రమాలున్నందున నవంబర్ మాసాంతంవరకూ తాను అక్కడే ఉండిపోవలసి వస్తున్నదని శ్రీ ప్రకాశ అన్నారు.

ఈరాష్ట్రంలో తానుకాలుగున్నర పండ్లపాటు గవర్నర్‌గా ఉన్న కాలంలో ఆంధ్ర జిల్లాలు వేరైనవనీ, యిప్పుడు అందమైన మలబార్ జిల్లా వేరవుతున్నదనీ ఆయనన్నారు.

దేశం-మొత్తం ప్రపంచంకూడ-త్వరితగతిని పురోగమిస్తున్నదనీ, అందువలన ఈ మారుతున్న కాలంలో పాతనినాదాలకు పట్టుకొని పాకులాడరాదనీ ఆయనన్నారు- దేశాన్ని విదేశీపాలననుండి విముక్తం చేయడానికి మనంత్రమించేకాలంలో పది,పన్నెండు సంవత్సరాలక్రితం పరిస్థితులు వేరు విధంగా ఉండేవి- స్వాతంత్ర్యానంతరం దేశం గొప్ప మార్పులకు గురిఅయినది- అందువలన మన పనివిధానంలో కొత్తదనాన్ని తేవడం అవసరమైనది.

వివిధ కాంగ్రెసు సంస్థల్ని సరియైన విధంగా నిర్మించకుండా కేవలం జాతీయవాదాల్ని జరపడంతో సంతృప్తిపడితే ప్రయోజనంలేదని ఆయన కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు- వారు సేవాపరతితో పని చేయాలి. తొలిపంచవర్షప్రణాళిక విజయం పేలాది కార్మికులు, కర్షకుల నిరంతర కృషివలేతమని ఆయనన్నారు- తాము సమవిధమైన ఆర్థిక వ్యవస్థనుపొందడానికి వ్యవసాయం, పరిశ్రమలపై ఎంతభారాన్ని వేయాలి అనే విషయాన్ని జాగ్రతగాపరిశీలించి ముఖ్యమైన నిర్ణయాన్ని గైకొనాలని ఆయనన్నారు.

హైద్రాబాద్, అక్టో 25

ఎ-ఐ-సి-సి కేంద్ర ఎన్నికల కమిటీ ప్రత్యేక ప్రతినిధులు టి-ఆర్ దేవ్‌గిరికర్ ఎం-పి, గోవిందమీనన్, సుకేంద్రమోహన్‌ఘోష్ జనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నికలలో పి-సి-సి-కి సహాయ పడేందుకు నిన్న ఇక్కడికి వచ్చారు.

ఎడుదలైన ముగ్గురి అరెస్టు

కాశ్మీర్ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు కుట్రపన్నిన అభియోగం

శ్రీనగర్, అక్టో 26

గత వారం కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు సమావేశాల్లో పాల్గొడానికి గాను విడుదల కావింపబడిన మాజీ డిప్యూటీమంత్రి ముబారిక్ షా, హకీం హబీబుల్లాలు యీ ఉదయం అరెస్టుచేయబడ్డారు-

వీరు ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్రచేస్తున్నట్లు అనుమానించబడి రాష్ట్ర ప్రిసెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం అరెస్టయ్యారు-.

వీరికంటూ కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్‌కు చెందినవారు. ఈ ఫ్రంట్‌ను గతసంవత్సరం అఫజల్ బేగ్ ప్రారంభించాడు-

బేగ్ కూడ నిన్న అరెస్టయ్యాడు-

కాశ్మీర్ లోయలో కుట్ర?

యుద్ధ విరమణరేఖ అవలఉన్న కొన్ని శక్తుల సహాయంతో కాశ్మీర్ లోయ ప్రశాంతంగా అల్లర్లను రేపి ప్రభుత్వాన్ని పడగొట్టాలని పన్నిన ఒకకుట్రకు చెందిన డాక్యుమెంట్లు కాశ్మీర్ పోలీసుల చేతికి దొరికాయి

కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంటు ప్రముఖులు కొందరు ఆజాద్ కాశ్మీర్ లోనివారితో కలిసి ఈకుట్ర పన్నారట-

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

ప్రపంచ దేశాల పరస్పరాధార పరిస్థితి

ఇథోపియా రాజు అభిభాషణ

బొంబాయి, అక్టో 26

ఇథోపియారాజు హెయిలీ సెలాస్సీ యీ రోజు యిక్కడ మాట్లాడుతూ ప్రపంచరాజ్యాలన్నింటిమధ్యా పరస్పరాధారావసరంతో కూడిన సంబంధాలే మనకాలిక వ్యవస్థలోని విశేషం అని పేర్కొన్నారు-

ఈరోజ ఆఫ్రికా మరియు విదేశ ఎగుమతిదార్ల ఛేంబర్ వారు హెయిలీ సెలాస్సీ గౌరవార్థం విందుచేశారు-

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాశ్మీయ పరిశోధనలు కాశ్మీయ ప్రగతి మూలంగా ప్రపంచంలోని అనేకదేశాలు మధ్యయుగాలనుండి బయటపడినట్లు కావడంతో పరస్పరాధారమైన ప్రవర్తన తప్పనిసరి అవుతున్నదన్నారు-

హెయిలీ సెలాస్సీకి గత రాత్రి ప్రభుత్వం గౌరవ పురస్సరంగా విందుజరిపి సన్మానించింది-

అన్నివిశేషాలలోకి ప్రపంచ రాజ్యాల ఆర్థిక పరస్పరాధారం మరింత విశేషం. ఆసియా, ఆఫ్రికా మారుమూలలోని పరిస్థితులవలన బహుశా పారిశ్రామిక రంగంలో ప్రభావం కనిపిస్తుంది. అలాగేబహుశా పారిశ్రామిక రంగంలో మార్పులు యితర దేశాలపై ప్రభావాన్ని పడుతుంది. పరిపంచ ప్రవర్తనకు ఈనాడు అంతర్జాతీయ వ్యాపారం ఇందువల్ల అత్యవసరమే అవుతున్నదని హెయిలీ సెలాస్సీ అన్నారు.

సమావేశానికి బొంబాయి గవర్నర్ చాగ్లా, కేంద్ర డిప్యూటీ పునరావాసమంత్రి జె.ఆర్. భోస్లే పరిశీలకులు హాజరయ్యారు.

కడపటి వార్తలు

నమితికి హంగరీ సమస్య

వాషింగ్టన్, అక్టో 26: హంగరీ సమస్యను విశ్వరాజ్యసమితికి నివేదించడం సాధ్యమా అనే ప్రశ్నను అమెరికా యితర దేశాలను సంప్రతిస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

హైద్రాబాద్, సికింద్రాబాద్
ప్రముఖ వ్యక్తుల జీవిత విశేషాలతో కూడిన
గైడ్ & డైరక్టరీ-1956
'ఆంధ్ర ప్రదేశ్' రాజధానికి వచ్చిపోయే ప్రయాణీకులకే గాక వివిధ వృత్తులకు చెందిన వారందరికి నిరంతరము ఉపయోగించు పుస్తకము.
180 పేజీలు వెల రు. 1-2-0 మాత్రమే
(ముఖ్యమైన ప్రతి బుక్ స్టాల్‌లోను దొరుకును)
పబ్లిషర్సు:- ఎగ్జిమ్సు [ప్రయివేట్] లిమిటెడ్
3-6-735 హిమాయత్‌నగర్, హైద్రాబాద్-1.
డిస్ట్రిబ్యూటర్సు: నందన్యూస్‌పేపర్ ఏజెన్సీ
579 సుల్తాన్ బజార్, హైద్రాబాద్-1.
5292 పద్మయ్య స్ట్రీట్, రెజిమెంటల్ బజార్, సికింద్రాబాద్.

పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సంచిక ప్రతి పంపుమని ప్రతి దినము అనేక కార్డులు వచ్చుచున్నవి. మా చందాదారులకు తప్పక పంపగలము. చందాదారులు కాని వారు 0-5-0 అణాల స్టాంపులు పంపుచు పూర్తి చిరునామా ఇచ్చిన వారికి సంచిక పోస్టుద్వారా పంపగలము.

మేనేజరు
గోలకొండ పత్రిక

అమెరికా ఎన్నికలు

పరిశీలించే నిమిత్తం ముగ్గురు సోవియెట్ ప్రతినిధులరాక

వాషింగ్టన్, అక్టోబర్ 26

అమెరికా ప్రజలు ప్రెసిడెంటును ఎలా ఎన్నుకుంటారో ప్రత్యక్షంగా చూడడానికిగాను సోవియెట్ యూనియన్‌నుంచి ఇద్దరు ముగ్గురు ఇక్కడకు వచ్చారు. వారు: ఎల్- ఎన్- సోలోవిఏవ్, సుప్రీమ్ సోవియెట్ డిప్యూటీ: ఇ-ఎల్- కుర్నియావ్సేవ్, పత్రికా రచయిత, ఇజ్వెస్తియా సంపాదక వర్గ సభ్యుడు ఎమ్. ఐ. రూబెన్‌స్టీన్, సోవియెట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు ఆర్థికశాస్త్ర ప్రవీణుడు.

ప్రెసిడెంటు పదవికి ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతుందో, నవంబరు ఆరున వోటింగు ఎలా జరుగుతుందో గమనించడానికిగాను ప్రతినిధులను పంపవలసిందిగా సోవియెట్ ప్రభుత్వానికి పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని వారు పంపబడ్డారు. సోవియెట్ కూటమికి చెందిన ఐదు యూరపియన్ ఉపగ్రహ దేశాలకు కూడా ఇటువంటి ఆహ్వానాలే పంపబడ్డాయి.

సంయుక్త వారము

ఏ. పి. యమ్. వారి

“చోరి చోరి”

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, ప్రాణ్, జానివాకర్, రాజ్‌మెహర,

ప్రభాత్

హైదరాబాద్.

అజంతా

సికింద్రాబాద్:

నేడు 3 ఆటలు:-

3-30, 6-30, 9-30 గం॥

కర్ణాటక ఫిలిమ్స్ రిలీజ్.

Trupix

10 వ సంయుక్త వారము.

మోహన్ సేగల్ వారి

‘న్యూఢిల్లీ’

తా॥ వైజయంతిమాల, కిషోర్‌కుమార్. నజీర్ హుసేన్.

సంగీతము:- శంకర్ జైకిషన్.

దర్శకత్వము:- మోహన్ సేగల్.

లిబర్టీ

హైద్రాబాద్.

రాయల్

హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:

3-30, 6-30, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

(Trupix)

BROADWAY AND COMPANY FOR STYLISH TAILORS BASHEERBAUGH, HYDERABAD ROAD

సుముఖ సం॥ ఆశ్వయుజ బు॥ ౧. ఉ. 10-27 పుష్య. ఉ. 10-44 రా. వ. 10-45 మొ॥ 12-15 వరకు,

వైవిధ్యము అనంతము

వేనవిలో దొరకు పుష్పములను వేనవిలో పరమాత్మకు అర్పింతును. వర్షాకాలమందు గరికపోచల నర్పింతము. శరదృతువులో రమ్యమైన పుష్పముల నర్పింతును. అందువలన ఆ పూజ నిత్యము నూతనమై శోభించుచున్నది. సేవా క్షేత్రంలోని ధర్మం యిట్టిదే. సాధనల వలన సేవలో వికాసం కలుగును.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 27

శనివారము

శాలివాహన శకము

మన దేశములోని పంచాంగాలను పరిశీలించినచో మనము శాలివాహన శకమును అనుసరించుచున్నట్లు స్పష్టముకాగలదు. విదేశ పరిపాలన, విదేశ భాషా విద్య, విదేశ సంస్కృతులవ్యాప్తితో పాటు, మనదిఅని మనము గర్వపడవలసిన దంతయును మనము పోగొటు కొనినాము. తుట్టతుదకు తిథి వార నక్షత్రముల కొరకు పంచాంగములను చూచుకొను అలవాటుకూడ చాలమట్టుకు తగ్గిపోయినది. ప్రస్తుతము క్రీస్తు శకము యే సంవత్సరమో మనము వెంటనే చెప్పగలుగుచున్నాము. కాని శాలివాహనశకము యేమిటో చెప్పలేక పోవుచున్నాము.

ఇటువంటిపరిస్థితిలో భారత ప్రభుత్వము గ్రిగోరియన్ క్యాలండరుతోపాటు శాలివాహన శకమునుకూడ గుర్తించి అనుసరించవలెనని నిర్ణయించుట మిక్కిలి సముచితముగా నున్నది. ఇది స్వదేశ జాతీయ ప్రభుత్వము చేయవలసిన పని. మన దేశములో శాలివాహన శకము తో పాటు విక్రమ శకాదులు కొన్నికలవు. ఈ శకాలలో ప్రస్తుతము దేని అనుసరణ శాస్త్రీయమో నిర్ణయించుటకై ప్రభుత్వము ఒక కమిటీని వేసినది. ఆ కమిటీ శాలివాహన శకమును శాస్త్ర సమ్మతమైనదిగా నిర్ణయించినది. మన తెలుగుదేశములో శాలివాహనశకము వ్యాప్తిలో నున్నదను సంగతి పంచాంగమును చూచు అలవాటు గల వారందరికిని బాగుగా తెలిసిన సంగతియే.

ఈ శాలివాహన శకమును యీ సంవత్సరం మార్చి 22 వ తేదీనుండి భారత ప్రభుత్వము గ్రిగోరియన్ క్యాలెండరులో వాటు అనుసరింపగలదు. మార్చి 22వ తేదీ చైత్ర శుద్ధ పాడ్యమి మనకు ఉగాది. తెనుగు సంవత్సరాదియైన ఆనాటినుండి శాలివాహన శకమునకు భారతప్రభుత్వ పరిగణన లభించుట మనకు సంతోషకరమైన సంగతి.

ప్రస్తుతము మన పంచాంగములను గుణించు సిద్ధాంతులు కొన్ని వేల సంవత్సరాలక్రింద సిద్ధము చేయబడిన సూత్రములను అనుసరించుచున్నారు. ఇందువలన కాలమునకు, ఋతువుకు సంబంధించిన వ్యత్యాసాలు గోచరించుచున్నవి. ఈ వ్యత్యాసాలను సరిదిద్దవలసిన అవసరముకలదు. ఇందుకొరకు వేల సంవత్సరాలక్రింద సిద్ధముచేయబడిన సూత్రాలను యీ మధ్య ఖగోళ సంబంధమైన పరిణామాలను, మార్పులను దృష్టిలోనుంచుకొని సరిచేయవలసి యున్నది. ఇందుకొరకు గత సంవత్సరము ఆంధ్ర ప్రభుత్వము శ్రీ కళ్లా వేంకటరావుగారి అధ్యక్షతన పంచాంగ సంస్కరణ సంఘము నొకదానిని యేర్పాటుచేసి యుండెను. ఆ సంఘమువారు యీ విషయమై సమగ్ర విచారణగావించి కొన్ని సూచనలు చేసియుండిరి. ఆ సూచనల ప్రకారము తెలుగు సంవత్సరాది సుమారు మూడు వారాలు ఇప్పటికన్న ముందుగ వచ్చుట సరియైనదని నిర్ణయింప బడినది. ఈ సంఘము వారి సూచనల కనుగుణముగా తెలుగు పంచాంగములు యీ సంవత్సరమునుండి అవసరమైన సవరణలలో వెలువడ గలవు. మొత్తము భారతదేశములో కూడ యీ దృక్పథములో పంచాంగాల సవరణ జరుగవలెను. ఉగాది నిర్ణయము అఖిలభారత స్థాయిలో జరిగినందున తిథి వార నక్షత్రాదులకు సంబంధించిన కడమ పంచాంగ విషయాలన్నింటిలోను నేటికి అనుగుణమైన మార్పులు చేయబడి అఖిల భారత స్థాయిలో సరిదిద్ద బడగలవని ఆశించవచ్చును.

జ్యోతిషము భారతీయులు కొన్ని వేల సంవత్సరాలక్రింద తెలుసుకొని అభివృద్ధి గావించిన శాస్త్రవిజ్ఞానము. ఉజ్జయినిలో విక్రమ విశ్వవిద్యాలయమునకు శంకుస్థాపన గావించుచు భారత ప్రభుత్వ హోం శాఖా మంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్ యీ సత్యమును గూర్చి ప్రస్తావించి మనకు సరియైన ఆదేశము నిచ్చిరి. స్వతంత్ర భారతమున మన ప్రాచీన విజ్ఞానమైన జ్యోతిషము, ఆయుర్వేదము మొదలైన విద్యలు పునరుద్ధరింపబడి, అవసరమైన పరిశోధనలు జరుపబడి నేటి కాలమునకు అనుగుణంగా సమన్వయపరచవలసిన ఆవశ్యకత కలదు. ఇందుకు మన ప్రభుత్వము తన కర్తవ్యమును నెరవేర్చవలెను.

అఖిలభారత నాస్తికుల సమావేశం

హైద్రాబాద్, అక్టోబరు 26

జనరల్ ఎన్నికలకుగాను ఒక నమస్టి పక్షాన్ని తయారుచేసేందుకు దేశంలోఉన్న నాస్తికులందరూ జనవరిలో కడపట్లా బ్రోద్దుటూరులో సమావేశం కాబోతున్నారు.

నూర్యాపేటలో జరిగిన నాస్తిక సభలో యీనిర్ణయం తీసుకోబడింది. శ్రీకాకా యీకార్యక్రమానికి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

సొంత ఇంటికి నెహ్రూ రాక

అలహాబాద్‌లో ఘనస్వాగతం

అలహాబాద్, అక్టోబర్ 26

బహుదినాలకు తన స్వగృహానికి వచ్చిన ప్రధాని నెహ్రూకు యీ ఉదయం అలహాబాద్‌లో బ్రహ్మాండమైన స్వాగతం యివ్వబడింది.

రైల్వేలమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితోపాటు ప్రధానినెహ్రూ ప్రయాణం చేసిన ‘పుష్పక్’ విమానం 9-50 లకు బంగోలీ విమానాశ్రయం చేరగానే తివర్ణశకాలాలతో అక్కడ హాజరైన అశేష ప్రజల జయధ్వానాలు మిన్నుంటాయి.

యు-పి-సి-సి- అధ్యక్షుడు మునీశ్వరదత్ ఉపాధ్యాయ, కార్యదర్శి శుక్లా, అలహాబాద్ నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆర్-ఎన్- జానులు నెహ్రూకు పుష్పమాలా లంకృతుని చేశారు-

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తనకూతురు శ్రీమతి ఇందిరాగాంధీ ఇతర బంధువులతోవచ్చి అన్నకు కలిసింది.

యు-పి- ముఖ్యమంత్రి సంపూర్ణానంద్, తదితర ఉన్నతాధికారులు మంత్రులు ఆయనను ఆహ్వానించారు- ఆయన అలహాబాద్‌లో రెండురోజులుంటారు.

నెహ్రూ విమానాశ్రయంనుండి నేరుగా స్వగృహమైన ‘ఆనంద భవన్’కు వెళ్ళారు.

నెహ్రూ ఆనందభవనంలో అడుగిడుతుండగా అలహాబాద్ పి-ఎన్-పి వారు నగర ప్రజలకు ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు సాధారణంగా కల్పించవలసిన సౌకర్యాలను కల్పించాలని కోరుతూ ఏదో ప్రదర్శనలు జరిపారు- ఈ ప్రదర్శన గురించి ప్రధాని నెహ్రూకు ఒక లిఖితపూర్వక లేఖ సమర్పించారు.

చక్కెర పరిశ్రమ

లోబైప్రాడక్టులు

బోధన్ సభలో అధ్యక్షుని సూచన

బోధన్, అక్టోబర్ 26

దక్కన్ చక్కెర పారిశ్రామికుల సంస్థ 13 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ కె. జె. సాయయ్య ప్రస్తుతం కార్ఖానాలలోఉన్న పెక్నాలజీ సంస్థవంటిది దక్షిణ భారతములోకూడా ఒకటి నెలకొల్పవలసిందిగా కేంద్రాన్ని కోరారు.

సమావేశాన్ని కేంద్రాహారమంత్రి శ్రీ జైన్ ప్రారంభించారు. (జైన్ ఉపన్యాసం నిన్ననే ప్రచురించాము).

శ్రీ సాయయ్య తన ఉపన్యాసములో చక్కెర పరిశ్రమాభివృద్ధికి పరిశోధనలను ప్రోత్సహించాలని కోరారు. ఇతర సౌకర్యాలను గురించి ప్రస్తావించి ఆయన చక్కెర ఫ్యాక్టరీలమధ్య ఉండవలసిన కనీసదూరాన్ని స్థిరీకరించి ఫ్యాక్టరీలకు చక్కెర ఉత్పత్తికై చెరకునప్పగించి జరిగేహామీ అవసరమని పేర్కొన్నారు.

ఇక ఈపరిశ్రమద్వారా లభించే బైప్రాడక్టులకట్ల ఇంకా శ్రద్ధవహించడం కానరావడంలేదంటూ ఆయన చెరకు పిప్పినుండి మంచి పుష్టికరమైన పదార్థాన్ని తయారుచేయవచ్చునన్నారు. ఈ పదార్థం పాననను తొలగించి తినుబండారంగా తయారు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఒరిస్సాలో రాజకీయ నేరస్తుల నిర్నిబంధ విడుదల

కటక్, అక్టో 24

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సందర్భంలో ఇక్కడ అరెస్టుచేసి కేసులు పెట్టబడిన వ్యక్తులనందరిని విడుదల గావిస్తున్నట్లు ఈకేసులను విచారిస్తున్న ప్రత్యేక మెజిస్ట్రేట్ శ్రీరావు యీవిషయాన్ని నేడు విలేఖరులకు తెలియజేశారు.

రాష్ట్ర పునర్నిర్మాణసందర్భంలో అరెస్టుచేయబడినవారిలో శ్రీయతులు చింతామణిఆచార్య, (మాజీ ఉత్కల్ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సిలర్) ఎల్-కె- మహంతి(పి-యస్. సి. మాజీసభ్యుడు) రాజకిశోర్, గురుచరణ్‌గారలు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోసేయుమింప బడినఉన్నతాధికారులు

హైదరాబాద్, అక్టో 25

ఆంధ్రప్రదేశ్ రాజ్యాంగ బద్ధమైన అధిపతిగా నిజాం ఉండరు కనుక ప్రస్తుతం కింగ్‌కోఠీమీద ఎగురుతున్న ఇండియా 31వ తేదీ సాయంత్రం దింపివేయ బడుతుంది. హుసుంజిల్ మీద నవంబరు 1 నుండి ఇండియా ఎగురుతుంది. కింగ్‌కోఠీ మీద నిజాం కుటుంబ పతాక (వంశ పతాకం) మాత్రం ఎగురుతుండ గలదు. గత 50 సంవత్సరాల నుండి కింగ్‌కోఠీలో ఉండబడిన విజిటర్స్‌బుక్ అక్కడే ఉంటుంది, ఇంటర్వ్యూలు ప్రత్యేక నేనురైతేనే లభిస్తాయి.

కొత్త రాష్ట్రపు అధికారులు

ఇకపోతే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో అధికారులుగా ఉండే వారి పూర్తి జాబితాను యీదినమున ప్రచురిస్తున్నాం:

పి. పుల్లారెడ్డి ఐ.సి.ఎస్.: ప్రధాన కార్యదర్శి, సి. శేషగిరిరావు ఐ. ఎ. ఎస్. అడిషనల్ కార్యదర్శి (జి.ఎ.డి), రాంలాల్ ఐ. ఎ. ఎస్ హోం కార్యదర్శి, ఎం. జి- రాజా ఐ. సి. ఎస్, రెవెన్యూ కార్యదర్శి, సి. దామోదరరెడ్డి.ఐ.ఎ.ఎస్ ఆర్థిక కార్యదర్శి, ఎస్.ఆర్. శాస్త్రి ఐ.సి.ఎస్. వ్యవసాయ కార్యదర్శి. ఆర్. త్రిసాద్ ఐ. సి. ఎస్ పారిశ్రామిక కార్యదర్శి, ఎల్.ఎన్.గుప్త ఐ. ఎ. ఎస్ ఆరోగ్య కార్యదర్శి. ఎస్-వి-అయ్యంగార్ ఐ. సి. ఎస్ విద్యా కార్యదర్శి, నారాయణమూర్తి లా కార్యదర్శి, అజీజనవదండ్ ఐ. ఎ. ఎస్ స్థానిక పరిపాలన కార్యదర్శి, వి.శ. రావు ఐ.సి-ఎస్ పి. డబ్ల్యు.డి కార్యదర్శి, శ.ఎన్- అనంతరామన్ ఐ.సి.ఎస్. సాంఘిక సేవా శాస్త్రిక కార్యదర్శి, సి. నరసింహం, ఐ.ఎ.ఎస్ ప్లానింగ్ డెవలపమెంట్ కార్యదర్శి (జి. ఎ. డి) ఎ. ఆర్. గోపాలకృష్ణయ్య కార్యదర్శి, ఇరిగేషన్ అండ్ పవర్ కార్యదర్శి, భారతచంద్ర [illegible] ఐ.ఎ.ఎస్ డిపార్టుమెంటు సెక్రటరీ-

హోం శాఖ

జి-జి- నాయుడు, బి- శ- ఆర్- శాస్త్రి ఐ.ఎ-ఎస్ డి-సెలు-

రెవెన్యూ శాఖ

పి-ఆర్- కృష్ణమూర్తి ఐ-ఎ-ఎస్ (భూ సంస్కరణలు), సి- సత్యనారాయణ్, ఎ- బిరలరావు ఐ-ఎ-ఎస్- డి- సెలు-

ఆర్థిక శాఖ

వి- నగరాజారావు, ఎస్- ఎ- ఖాదర్ ఐ- ఎ- ఎస్, మహ్మదలీ అబ్బాసీ ఐ-ఎ-ఎస్, ఎస్. సత్యనారాయణ డి-సెలు.

వ్యవసాయ శాఖ

ఎస్-జి- అప్పారావు, మీర్జా మొహియుద్దీన్ బేగ్ ఐ-ఎ-ఎస్ డి-సెలు-

పరిశ్రమల శాఖ

ఎం- లోకనాథన్ డి- సె-

ఆరోగ్య శాఖ

ఎస్- కోటేశ్వరరావు డి- సె-

విద్యా శాఖ

ఎస్-ఎస్- బిల్‌గ్రిమి డి-సె-

న్యాయ శాఖ

వి-ఎ. వెంకటావధాని (ఎడా స్టేషన్ వర్క్), పసియల్లాహుస్సేనీ, జి- ఎం- పంతే, బంకట్ ప్రసాద్, డి-సెలు, సి-గురుమూర్తి అండర్-సి-

స్థానిక స్వపరిపాలన

టి-ప్రభాకరరావు ఐ-ఎ-ఎస్- డి- సె-

పి. డబ్ల్యు. డి.

నవాబ్ అక్బర్ నవాబ్ జంగ్, ఎం- రామన్న డి-సెలు-

సాంఘిక సేవ కార్మిక శాఖలు

ఎస్-డి- ఫెన్టన్‌జీ డి-సె-

ప్లానింగ్ అభివృద్ధి శాఖ

ఎల్- భక్తవత్సలం, వెంకట్రాయుడు ఐ.ఎ.ఎస్,పి- వెంకటేశ్వరరావు డి-సెలు, సి-సింహాద్రి, ఐ-వి-రామిరెడ్డి ఐ-ఎ-ఎస్. డిప్యూటీ డెవలప్మెంటు కమిషనర్లు.

శాఖల అధికారులు

డబ్ల్యు. వెంకటస్వామి రిజిస్ట్రేషన్ స్టాంపుల ఇన్స్‌పెక్టర్ జనరల్, ఆర్.వెంకటరెడ్డి హిందూరి లిజియన్ ఛారిటబుల్ ఎండోమెంట్ల కమిషనర్, త్రియంబకలాల్ ఎండోమెంట్ల డైరెక్టర్ మరియు రెవెన్యూ బోర్డు నంయుక్త కార్యదర్శి, ఐ.జె. నాయుడు ఐ. సి- ఎస్- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టరు, భగవాన్‌దాస్ ఐ. ఎ- ఎస్- ఫిషరీస్ యానియల్ హజ్ బ్రాంచి శాఖ డైరెక్టరు, రాయ్‌దౌలత్రాయి అడవుల ఛీఫ్ కన్సర్వేటర్ కె- ఎస్- ప్రభాకరరావు కంట్రోల్ వస్తువుల డైరెక్టరు మరియు కామర్స్ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టరు, దివేకియా ఎకనమిక్స్ స్టాటిస్టిక్స్ బ్యూరో డైరెక్టరు, డి-ఎస్- రెడ్డి విద్యా శాఖ డైరెక్టరు, శ్రీనివాసాచారి అర్కియాలజీ డైరెక్టరు, ఆర్- ఎం- జోషి సెంట్రల్ రికార్డ్సు, కె. ఐ- విద్యాసాగర్ కామర్స్ పరిశ్రమల శాఖ, డా॥ ఆర్- వి- రావు పరిశ్రమల శాఖ (చేనేత) అడిషనల్ డైరెక్టర్, సులాం రసూల్ స్ట్రింటింగ్ స్టేషనరీ డైరెక్టర్, వి- రాజేశ్వరరావు ఐ-ఎ- ఎస్- లేబర్ కమిషనర్, ఎ- రామమూర్తి ఫ్యాక్టరీల ఛీఫ్ ఇన్స్‌పెక్టర్, కె- సుబ్రహ్మణ్య నాయుడు ఐ- ఎ- ఎస్- సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆర్- మధుసూదనరావు సహకార సంఘాల అడిషనల్ రిజిస్ట్రార్, ఎస్- యాగంటి సాంఘిక సేవా శాఖ డైరెక్టర్, సాంబమూర్తి కొండజాతుల సంక్షేమ డైరెక్టర్, కుమారి జె- జమునాబాయి మహిళా సంక్షేమం సమఫలీభూత ఐ- ఎ- ఎస్- ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మరియు స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ అధ్యక్షుడు, గురుప్రసాద్ ఆర్- టి- డి- నూపరిం పేండెంట్,సయ్యద్ మహ్మద్ హుస్సేన్ ఐ. జి- పి- ప్రిజన్స్, మేజర్ రావు ఐ- ఎం- ఎస్- మెడికల్ సర్వీసు డైరెక్టర్, డా॥ ఎల్- డి- ఖత్రి ప్రజారోగ్య శాఖ డైరెక్టర్, రాఘవరెడ్డి లోకల్ అడిట్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్.

[illegible] ఛీఫ్ ఇంజనీర్ [illegible] సాగర్ డాం, నరసింహారావు [illegible] సాగర్ [illegible] ఛీఫ్ ఇంజనీర్, హార్టికల్చర్ అడిషనల్ ఛీఫ్ ఇంజనీర్, దుర్గాని హైదేవ్ ఛీఫ్ ఇంజనీర్ శేషావతారం, జనరల్ మరియు పబ్లిక్ హెల్తుఛీఫ్ ఇంజనీర్, భయ్యాం భవనాల ఛీఫ్ ఇంజనీర్, సోమయాజుల విద్యుచ్ఛక్తి ఛీఫ్ ఇంజనీర్, ఎస్- ఎ- ఖాదర్ అడిషనల్ ఛీఫ్ ఇంజనీర్-

కనీలకాశీపతి సమాచారశాఖ డైరెక్టర్, శ్రీమతి రాజ్యం సిన్హా డిప్యూటీ డైరెక్టరు, కమల్ ప్రసాద్, అసిస్టెంటు డైరెక్టరు, శ- లక్ష్మీనారాయణ అసిస్టెంటు డైరెక్టరు సయ్యద్ సలాంద్ హుసేన్ హెడ్ క్వార్టర్సు పైర్ బోర్సు కమాండర్, కృష్ణయ్యనాయుడు పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ కార్యదర్శి, బోయిభీమన్న ప్రభుత్వ సీనియర్ ట్రాన్స్‌లేటర్-

బోర్డాఫ్ రెవెన్యూ

శ- ఎం- ఉన్నికన్ ఐ- సి- ఎస్ ఫస్టుమెంబరు, ఎం-పి- శాయి ఐ- సి- ఎస్, వి- వి- సుబ్రహ్మణ్యం ఐ- సి- ఎస్, జమీందారుల్ ఐ- ఎ- ఎస్- సభ్యులు, సయ్యదలీ . ఐ- ఎ- ఎస్- నిజాం అతియత్, శ. సుబ్బారావు ఐ- ఎ- ఎస్- కార్యదర్శి, కే- వాసుదేవరావు జాయింట్ సెక్రటరీ, డి- ధనసింగ్ అడిషనల్ జాయింట్ సెక్రటరీ, గౌస్ మొహియుద్దీన్ సెటిల్మెంట్ డైరెక్టరు, కాశీం జంగ్ జాయింట్ డైరెక్టరు, సయ్యద్ మొహియుద్దీన్ ఐ-ఎ.ఎస్- ఎక్సైజు డిప్యూటీకమిషనరు రెవెన్యూ బోర్డు జాయింట్ సెక్రటరీపేట, శంకర్జీ కమ్యూనియల్ పన్నుల డిప్యూటీ కమిషనరు మరియు జాయింట్ సెక్రటరీ, అబ్దుల్‌హలీం జాయింట్ సెక్రటరీ మరియు భూసంస్కరణల స్పెషల్ ఆఫీసర్, టి- ఎస్- కపూర్ కాండిశీఆస్తి అడిషనల్ కస్టోడియన్, రహిముద్దీన్ హుస్సేన్ సివిల్ సప్లయిస్ డైరెక్టరు మరియు ఛీఫ్ అకౌంట్స్ ఆఫీసర్-

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

శ- సుబ్బారావు ఛీఫ్ జస్టిస్' పి- దండ్రాలరెడ్డి, కే- ఉమామహేశ్వరరావు, శ- భీమశంకరం, పి- సత్యనారాయణ రాజు, ఎస్- జి- కృష్ణారావు, సయ్యద్ కమర్ హుసేన్, మనోహర ప్రసాద్, మహ్మద్ అహ్మద్ అన్సారీ, ఎ- శ్రీనివాసాచారి, పింగళి జగన్మోహనరెడ్డి, ఎస్. కుమారయ్య, ఎస్- ఎస్- రాఘవన్ జస్టిస్‌లు, నరసయ్య అడ్వొకేట్ జనరల్-

పబ్లిక్ సర్వీస్ కమిషన్

సి- విశ్వనాథమూర్తి చైర్మన్, ఎం-వి- వెంకటరమణ నాయుడు, పి-, రామిరెడ్డి ఐ- ఎ- ఎస్-(రిటైర్డు), షాకరలీమీర్జా (సభ్యులు)-

విద్యాశాఖ

డా॥ ఎస్-రాంలాల్ జాయింటు డైరెక్టరు, డా॥ వి- సి- వాసుదేవనీయరు డి- డైరెక్టరు ఐ- నీలా రామారావు డి- డై, ఎస్-ఎ. శేషాచార్య, జి- సూర్యనారాయణమూర్తి మిస్- బి- జి. ఆల్లేష అసిస్టెంటు డైరెక్టర్లు, డా॥ సి-వి- రావు డి-డై, ఎ-ఫణీంద్రుడు, ఎల్-బుల్లెయ్య డి- డైలు-

విద్యా సెక్రటేరియట్

పి- గోపాలరావు,డి. శాయయ్య. జి- నాగరత్నం, ఎం- కె- రహమాన్ అసిస్టెంటు కార్యదర్శులు-

ప్రభుత్వ కార్యాలయాల మార్పు

హైదరాబాద్, అక్టో 26

ముఖ్యమంత్రి సెక్రటేరియట్ కార్యాలయం నల్లగుట్ట భవనంలోని 16వ నెంబరు గదికి మార్చబడింది.

లేబరు కమిషనర్ కార్యాలయం హిమాయత్‌నగర్‌లోని ‘బహారిస్తాన్’ భవనంనుంచి హైదరాబాదులోని ‘అయినాఖ్ అక్బర్’ భవనానికి మార్చబడింది.

లేబర్ కమిషనర్‌కు సంబంధించి [illegible] కార్యాలయాలు [illegible] అయినాఖ్ [illegible] నుండి [illegible] భవనానికి మార్చబడినవి. ఈ భవనంలో యింకనమూడు [illegible] కార్యాలయం హైదరాబాదు.

లేడీ లేబరు కార్యాలయం, సిటీ యస్ లేబర్ కార్యాలయం, దేవుడి శ్రాంతం, మెదక్ లేబర్ కార్యాలయం, హైదరాబాదు దక్కన్, లేబరు కార్యాలయం, నగరశ్రాంతం నెం 1 లేబరు కార్యాలయంనగర ప్రశాంతం నెం 2 పాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్ల ఇన్‌స్పెక్టరు; హైదరాబాదు దక్కన్ గనులు, భూగర్భ పరిశోధనల శాఖ డైరెక్టరు కార్యాలయం ఖైరతాబాదులోని నక్షీకుతభవనం నుంచి చార్‌మినార్ వద్దగల సర్దార్ మహల్‌కు మార్చబడింది-

పర్యాటక కార్యాలయాల ఛీఫ్ ఇన్‌స్పెక్టరు కార్యాలయం: ఇంతవరకూ హిమాయత్ నగర్‌లోగల ప్రభుత్వ కార్యాలయాల ఛీఫ్ ఇన్‌స్పెక్టరు కార్యాలయం హైదరాబాద్ దక్కన్ ఖైరతాబాదులోని 410 వ నెంబరు భవనంలోకి మార్చబడింది. ఈ భవనంలోనే ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ బ్యూరోకూడా ఉన్నది.

ఇంతవరకూ ఖైరతాబాదులోని బెల్లావిస్తా సౌధానికి ఎదురుగా గల 258వ నెంబరు పి. డబ్ల్యు. డి. భవనంలోగల పి డబ్ల్యు డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం హైదరాబాదు నం. 2 పూర్ణ కంజ్‌లోని ఎర్రమంజిల్ దేవిడీ (తాయిగానర్ విశారులుమార్గ్) లోకి మార్చబడింది.

నేపాల్ ప్రధాని ఇండియా పర్యటన

డిసెంబరులో 14 రోజులు

ఖాట్మండు, అక్టోబర్ 26

నేపాల్ ప్రధాని శ్రీ టంకా ప్రసాద్ ఆచార్య భారత ప్రభుత్వాహ్వానంపై డిసెంబరులో 14 రోజుల పాటు భారతదేశంలో పర్యటించబోతున్నారు.

ఈ విషయాన్ని శ్రీ ఆచార్య విలేఖరుల గోష్ఠిలో నిన్న వెల్లడిస్తూ తాను ఇండియాలో సాధింపబడుతున్న అభివృద్ధిని, స్కీములను పరిశీలించదలిచానని అన్నారు.

నేపాల్‌లో ప్రథమ జనరల్ ఎన్నికలకు విశ్వాసాన్ని పూర్తవుతున్నట్లుకూడా ఆయన అన్నారు.

ధంగా గారి విదేశ యాత్ర

ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు ముందే

నిన్ననే ప్యారిస్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవాలకు ఆచార్యరంగాగారు ఆంధ్ర ప్రాంతంలోనేకాదు, భారతదేశంలోనే ఉండకుండా విదేశం వెళ్ళిపోతున్నారు.

ఈ వేళ ఆయన ప్యారిస్‌కు ప్రయాణం కట్టారు.

భారత కిసాన్ సమ్మేళన అధ్యక్షులు హైదరాబాదులో ప్రొ॥ ఎన్ జి- రంగా ఎం- పి గారు యీనెల 28,29,30 తేదీలలో ప్యారిస్‌లో జరిగే అంతర్జాతీయ కర్షక కాంగ్రెస్ సభలను ప్రారంభిస్తారు.

ఆయన పోలస్ట్రీకూడా వెళ్ళి అక్కడ సహకార వ్యవసాయ పద్ధతిని పరిశీలిస్తారు.

ప్రొ॥ రంగా ఇంగ్లండ్, పశ్చిమ జర్మనీ స్విట్జర్లండ్‌లుకూడా వస్తారు.

పంచాంగ సంస్కరణ

ప్రభుత్వ నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26

భారతదేశంలో వాడుకలోవున్న వివిధ రకాల పంచాంగాలను పరిశీలించి, భారతదేశానికంతకూ ఒకే ఒకశాస్త్రీయపంచాంగాన్ని రూపొందించడానికి సూచనలు యివ్వడానికి భారత ప్రభుత్వం 1951 నవంబరులో ఒకకమిటీని నియమించింది. ఆకమిటీ 1955 లో తమ నివేదికను అందజేసింది. ఆ కమిటీ చేసిన సిఫారసులు [illegible] ప్రభుత్వం రాష్ట్రాల సలహాలతో పరిశీలించి [illegible] నిర్ణయాలను చేసింది [illegible]

1. [illegible] కార్యకలాపాలు తదితర వ్యవహారాలకు గ్రిగేరియన్ కాలెండరు యేకముగ వుకూడ వాడుకలో వుండాలి.

2. ఈ కమిటీ సూచించిన భారతదేశానికంతకూ ఏకైక పంచాంగం 1956 మార్చి 22 నుంచీ ప్రారంభం కావాలి.

3. భారత ప్రభుత్వ గెజెటు యొక్క ప్రచురణ తేదీ క్రింద కొత్త పంచాంగం తేదీ, గ్రిగేరియన్ కాలెండరు తారీఖు వుండాలి.

4. ఆల్ ఇండియా రేడియో వివిధ భాషలలో ప్రసారంచేసే వార్తా విశేషాలలో ఆరోజు కొత్త భారతీయ తేదీతోపాటు, గ్రిగేరియన్ తారీఖును కూడ ప్రకటించాలి.

5. ప్రభుత్వం జారీచేసే కాలెండర్లలో గ్రిగేరియన్ తారీఖులతో పాటు కొత్త భారతీయ తేదీలను కూడ యివ్వాలి.

6. ఈ కొత్త భారతీయ పంచాంగాన్ని గ్రిగేరియన్ కాలెండరుతో పాటు వుపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరాలి.

7. మత సంబంధమైన పండుగలను యివ్వడం యివ్వటంలో సెలవులలో మార్పు వుండకూడదు. అయితే ఈ కమిటీ చేసిన సూచనలను సాధ్యమైనంతవరకూ పాటించాలి.

ఈ కమిటీ తయారుచేసిన నివేదికను అన్ని భారతీయ భాషలలోనూ, సంస్కృతంలోనూ ప్రచురించడానికి వీలుగా జరుగుతున్నాయి. ఆంగ్ల పత్రికలు ప్రభుత్వ ప్రచురణలను విక్రయించే అన్ని షాపులలోను అభ్యమవుతాయి.

ఈ కొత్త పంచాంగం మత సంబంధమైన వాటికి పాటించి తీరాలనే నియమంలేదు. ఈ కొత్త పంచాంగం ప్రకారం మత సంబంధమైన వాటికి తేదీలను వారే నిర్ణయించుకోవచ్చును.

సర్వోదయ ప్రచారానికి రామస్వామిగారి విరాళం

హైదరాబాద్, అక్టో 26

సర్వోదయ సాహిత్య ప్రచార సమితికి భూదాన సర్వోదయ సాహిత్య ప్రచురణకై శ్రీ శ్రీ రామస్వామి ఎం.పి గారు పదిరూపాయలు విరాళమిచ్చారు.

గ్రామ వార్తలు

శ్రీనీలం సంజీవరెడ్డిగారి ఎన్నికకు హర్షం

భువనగిరి, అక్టోబరు 25

ఆంధ్ర సర్దార్ బిరుదనొందిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సూతన రాష్ట్రమునకు ఏకగ్రీవముగా ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడినారను వార్త స్థానిక ప్రజలకు సంతోషకారణమైనది. శ్రీనీలం సంజీవరెడ్డి అన్నివిధముల శక్తిగలవారు పరుషచిత్తభావము లేనివారు వారి ఎన్నిక రాష్ట్రాభివృద్ధికి తోడ్పడగలదని ప్రజలు భావిస్తున్నారు.

మరమగ్గాలపై ఆంధ్రప్రభుత్వ నిర్ణయానికి హర్షం

కర్నూలు, అక్టో 26

చేనేతరంగంలో మరమగ్గాలు ప్రవేశపెట్టరాదన్న నిర్ణయం తీసుకొన్నందుకు ఆంధ్రమంత్రివర్గాన్ని అభినందిస్తూ కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు భట్ట కుమారస్వామి కడపజిల్లా చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బంగా వెంకటనుబ్బయ్యగార్లు ఒక సంయుక్త ప్రకటనచేశారు. ప్రభుత్వం యీనిర్ణయంద్వారా చేనేతపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లక్షలాది చేనేతకార్మికులకు యోధోత్సాహాన్ని కలిగించిందనీ వ్యవసాయం తరువాత భారతదేశంలో హెచ్చు మంది జనకర్షించుకున్న చేనేతపరిశ్రమను గాక చేతివృత్తులపై జీవనము సాగిస్తూయున్న కోట్లాదిప్రజలకు ఈనిర్ణయం ఆశాజనకమని ఆ ప్రకటనలోగలదు.

మోసగాండ్ల రాజకీయ ప్రచారాలు

హుజూరాబాద్, అక్టో 26

హుజూరాబాదు తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు:-

హుజూరాబాద్ తాలూకా కాంగ్రెసు పార్టీని విచ్ఛిన్నంచేసే ఉద్దేశంతో కొందరు మోసగాండ్లు ప్రయత్నాలు చేయుచున్నారు. సోషలిస్టు పార్టీ సానుభూతిపరులనుకొందరు అల్లిరెడ్డి కాంగ్రెసు పేరుతో ప్రజలను మోసంచేయ చూస్తున్నారు. వీరు కాంగ్రెసుకిరియాశీలసభ్యులనుచెప్పుకొంటున్నట్లు తెలుస్తున్నది కానీవీరు ప్రాథమిక సభ్యులుగూడ కారు. కాబట్టి కాంగ్రెసు సభ్యులు సానుభూతిపరులు యీ మోసమును గుర్తెరుంగగలరని ప్రచారాలను నమ్మవద్దని కోరుచున్నాను.

జోగిపేట వర్తకసంఘం

జోగిపేట, అక్టో 26

శ్రీ చింతల శంకరయ్యగారి భవనములో శ్రీ చింతల శంకరయ్యగారి అధ్యక్షతన జరిగిన సమావేశములో వర్తకసంఘమునకు ఎన్నికలు జరిగి యీదిగువవారు ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు శ్రీ చింతల శంకరయ్య ఉపాధ్యక్షులు శ్రీ రంగాకిష్టయ్య కార్యదర్శి శ్రీ ఆడాల శంకర్ సహాయ కార్యదర్శి శ్రీ జామిని వీరన్న కోశాధ్యక్షులు శ్రీ యెడిరి చెన్నయ్య మరియు 20 మందిని సభ్యులుగా చేర్చుకొనిరి.

ఇనాందార్ల గోడు

మధిర, అక్టోబరు 26

మధిర తాలూకా వగరపాడు నుండి శ్రీరైతు వేదాద్రిశాస్త్రిగారలు వ్రాస్తున్నారు:

"ఖాదరాబాద్ యినాముల రద్దు చట్టం 1954లో శాసనం గావించబడి 16 జూలై 1955న రాష్ట్రపతిచే ఆమోదించబడి 20 జూలై 1955 నాటికి ప్రజలకు గావించబడినది. యీ చట్టం పరిశీలనం దేవదాయ ధర్మదాయ శాఖలకు యినాములకన్న తక్కిన ఇనాములన్నీ రద్దుగావించ బడినవి. 4-11-55 నాడీన ప్రభుత్వము క్రింది రెవెన్యూ ఉద్యోగులకు యినాముల "దస్తిగిర్దా" చేసుకొనిరకము వసూలు చేసి ఖజానాలలో జమకట్ట వలసినదిగా అర్జీలుపంపిరి. గ్రామోద్యోగులు ఆ విధముగానే గ్రామాదులలో వాటింపు చేయించి, రకములు వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలలో దాఖలుపర్చిరి.

యినాందార్లలో చాలామందికడు బీదవారున్నారు. వారు కేవలం యినాంభూములపై వచ్చు శిస్తుచే జీవించువారున్నారు. వీరల స్వాధీనములో భూమిలేదు. చాలా భాగం రైతులు స్వాధీనములోనే వుండిపోయిన కారణముచే జీవించుటకు దుర్భరముగా నున్నది. సంవత్సర కాలమునుండి ఇనాందార్లు దిక్కుతోచక అలమటించుచూ వున్నారు.

ఇనాం రద్దుచట్టం ప్రకారము ఇనాందార్లకు నష్టపరిహారము గాని లేక చట్టంమేరకు భూమికాని ప్రభుత్వము పెట్టవలసిన బాధ్యతకన్నా చూచు యీ బీదలపై యింకా పడలేదు. దీనివల్ల యినాందారుల బాధలు దినదినము పెరిగి పోవుచున్నవి. కేవలం శిస్తులపై జీవనము గడుపు యినాందార్ల బాధలు వర్ణింప నలవిగాదు. దున్ను కొనుటకు భూమి లేదు- మరియొకమార్గం అగుపించదు.

నవంబరు 1 నుంచి "ఆంధ్ర ప్రదేశ్" అను నూతనరాష్ట్రం అవతరించ బోతూవుంది- ఆలోగా వరైనా యినాందార్లకుతగిన న్యాయం లభించునేమో? గాన ప్రభుత్వము వారు యినాందార్లకు [illegible] నష్టపరిహారం, [illegible] భూమి [illegible] దస్తిగిర్దా ఆదులు చేసిన బాధితులకు యినాం దార్లకు నష్టపరిహారంగా యిప్పించు లాగున్నా ఆర్జీలు జారీ చేయగలరని కోరుచున్నాను."

సంజీవరెడ్డిగారికి అభినందనలు

మధిర, అక్టోబర్ 25

మధిర వర్తకసంఘ కార్యవర్గం 23 వ తేదీన సమావేశమై శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడుగా యెన్నుకొనబడినందుకు ఈ కమిటీవారు హృదయ పూర్వకముగా అభినందించుచు తీర్మానించారు.

శ్రీ జార్జుల రామకృష్ణారావు గారిని కేరళగవర్నరుగా నియమించినందుకు ఈ కమిటీవారు అభినందించుచు మహోన్నతి ఆంధ్రుల యేకీకరణలో ముఖ్యపాత్ర వహించి నూతన ఆంధ్ర ప్రదేశ్‌కు శ్రీ వారు చేసిన అమూల్యసేవను ఆంధ్రులు జడయజాలవందుకు చింతించుచు తీర్మానించారుకూడా.

డాక్టరుపై దౌర్జన్యం

నడిగిరిపేట, అక్టో 26

నడిగిరిపేట గ్రామంలోగల సివిల్ ఆసుపత్రి కంపౌండర్ డాక్టర్ శ్రీ చామోదరరెడ్డిగారిపై దౌర్జన్యం జరుగగా తలపగిలినట్లు తెలియవచ్చింది. పోలీసువారు కంపౌండర్‌ను కస్టడిలోనికి తీసుకొనినట్లు కూడా తెలియుచున్నది. (ఒ. వి.)

బాదేపల్లి కమిటీ, హైస్కూలు దుస్థితి

బాదేపల్లి, అక్టో 26

స్థానిక విద్యాకమిటీవారిచే ఇచ్చట నాలుగుసంవత్సరములనుండి హైస్కూలు నడుపబడుచున్నది ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలకూడ కమిటీవారి భవనములోనే యున్నది. కమిటీగాని, ప్రభుత్వముగాని ఇంతవరకు శ్రద్ధతో స్కూలు కార్యక్రమములను పరిశీలించి యెరుగవు. ఆ కారణమున కమిటీ ఉపాధ్యాయులు విద్యార్థులు అనేక కష్టనష్టములకు గురియగుచున్నారు. పాఠశాలలో విద్యాబోధన పూర్తిగా అడుగంటిపోయినది- సమ్మెలు, స్వార్థులు, స్థానిక, దేశ, రాజకీయములు మొదలగునవి వలన పాఠశాల చరిత్రకమిటీవారి పాలనపూర్తిగా మారిపోయినది-

స్కూలు కార్యక్రమములను సూర్పి కమిటీ యున్నదనూ శ్రద్ధ తీసుకొనియెడుగదు- విద్యాబోధన కవసరమగు పరికరములు కమిటీవారు ఇంతవరకు చేకూర్చలేదు- కమిటీఉపాధ్యాయులకు నెలల తరుబడి జీతములివ్వకుండుట వారిలో అసంతృప్తి పూర్తిగా చెలరేగినది- వసూలు చేయబడిన చందాలు తారుమారు చేసి-స్వాహా- చేయుటచే ప్రజాసహకారము కమిటీ పూర్తిగా కోలుపోయినదని తెలుస్తున్నది.

ఉపాధ్యాయులలో, విద్యార్థులలో, కమిటీలో గ్రూపులుతయారయినవి.

ఈవిషయముల నన్నింటిని క్రితి పూర్వకముగా వివరమునతో ప్రభుత్వమునకు అనేక తర్యాయములు తెలియబరిచినప్పటికీ యెంతమైన చర్యలుతీసుకున్నట్లుకనుపించుటలేదు. (ఒ. వి)

చేల్వూరు గ్రామ పంచాయితీ బోర్డు

హుజూరాబాద్, అక్టో 26

హుజూరాబాద్ తాలూకాకు చెందిన చెల్వూరు గ్రామ పంచాయితీ బోర్డు ఎన్నికైదాదాపు 1½ సం॥ సంవత్సరం గడచింది. ఈ కాలపరిమితిలో గ్రామ ప్రజలవద్దనుండి వసూలు చేసిన డబ్బు ఇప్పటికి రెండు వేల రూపాయలు మించినది. ఈ డబ్బు నిల్వచేసి పెట్టినారో కాని, ప్రజల అవసరాలకు ఖర్చుపెట్టలేదు.

ఈ గ్రామము ప్రతిరోజు తుంగతుర్తి పరగణుటకొరకు నల్గురు పరిపాలకులు కలరు. వీరు గ్రామ బజార్లు రోజు శుభ్రము చేయుటలేదు. వీరు సర్ పంచుగారి దేవిడీ చుట్టు శుభ్రపరచుపరకే మొత్తము కాలము సరిపోవుచున్నది.

ఈ గ్రామానికి బజారు లైట్లు బడ్జెటునుండి డబ్బు కేటాయించి సర్ పంచుగారు వద్దెనుకు లైట్లు తెచ్చినారు. వీటిని తీసుకున్నప్పుడు వ్యాపారస్తుడు ఒక లైటు ఎక్కువగా కమీషన్‌పై ఇచ్చినాడు. ఆ కమీషన్‌పై వచ్చిన లైటును సర్ పంచుగారు తమ దేవిడీలో స్థాపించుకొన్నారట.

ఈ గ్రామములోని బజార్లు చెత్త చెదారముచే నిండివున్నవి. బజార్లలో ఎక్కడచూచిన బురద, పెద్ద పెద్ద రాళ్ళు భూమిలోనికి పాతుకుపోయి కనబడుచున్నవి. నడుచుటకు చాల కష్టముగా వున్నది. గ్రామ ప్రజలు ఈవిషయమై సర్ పంచుగారికి చెప్పుకొనగా పెడచెవిని పెట్టినారు.

ప్రభుత్వమువారు ఈ విషయమై పడచే పంచాయితీ బోర్డులపై దృష్టి నుంచి ప్రజా బాధలను తీర్చగలరని ప్రజల కోరిక. (ఒ. వి.)

వెనుకబడ్డ జాతులకు ప్రభుత్వ సహాయం

కూనూరు, అక్టోబరు 26

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో వెనుకబడ్డ జాతులవారికి ప్రభుత్వం చేస్తున్న సహాయం తొలి ప్రణాళికలో 3½ కోట్లు ఎక్కువనీ, తొలి ప్రణాళికలో 39 కోట్ల రూపాయలు కేటాయించబడగా ద్వితీయ ప్రణాళికలో 90 కోట్లు కేటాయించబడ్డాయనికేంద్రప్రభుత్వ పెడ్యూల్డు తరగతులు, జాతుల కమిషనరు శ్రీ యల్-యమ్ శ్రీకాంత్ అక్టోబరు 22 వ తేదీన నీలగిరిజిల్లా కొండజాతి ప్రజల ద్వితీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు-

వెనుకబడ్డ జాతుల జాబితాలో మరొక 12 తెగలు చేర్చబడ్డాయనీ, వెనకబడ్డ జాతుల జాతి జనాభా ఒకకోటి 90 లక్షలుండి 2 కోట్ల 95 లక్షలకు పెరిగిందనీ, ప్లాన్లమెంటులోకూడా వారి ప్రాతినిధ్యం ఎక్కువకాగలదనీ శ్రీకాంత్ తెల్లడించారు-

సబ్ ఓవర్సీయరైన పెంపరరీ మేస్త్రీ

వరంగల్లు, అక్టో 26

58 సంవత్సరముల ఒక పెంపరరీ మేస్త్రీని ఒక్కసారే సబ్ ఓవర్సీర్‌గా, డెవలప్‌మెంటు కార్యదర్శిగారు కమ్యూనిటీ ప్రాజెక్టు (ములుగు)లో ఉద్యోగ నియామకం చేసినట్లు నిర్వివాదాంశంగా తెలుస్తున్నది. వీరి నియామకం జూన్ మాసంలో జరిగినప్పటికీ ఇంతవరకు వారికి జీతం దొరకలేదు. వారు పనిచేస్తున్న సర్టిఫికెటు బాఖలు చేయకపోవటమే కారణమని తెలుస్తున్నది. (స్వ. వి.)

ఆయుర్వేదబోర్డు నిర్మాణం

కర్నూలు, అక్టో 26

ఆంధ్రప్రభుత్వ ఆరోగ్యశాఖా మాత్యులు శ్రీ కళా వెంకటరావు గారిని వైద్య శ్రీ డా॥ ప్రకాశపంద్ర కతపతి ప్రభృతులు కలుసుకొని ఆయుర్వేదవిల్లు విషయమై చర్చించారు. మంత్రిగారు ఆయుర్వేద బిల్లుకు రాష్ట్రపతిఆమోదం పబ్బించడం తెలిపినారు. ఆయుర్వేదబోర్డు నిర్మాణంగూర్చి అడగ్గా- నవంబరు పంచవవారంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేదబోర్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు-

కాంగ్రెస్ సభ

గంట్ల కుంట్ల, అక్టోబర్ 26

స్థానికంగా తాలూకా కాంగ్రెసు 19 వ తేదీన బహిరంగసభ జరుపబడినది. కొడకండ్ల, ఏమునూరులు, పెదపంగర గ్రామాలనుండి కార్యకర్తలు ఈసమావేశంలో పాల్గొనిరి. శ్రీ పాలకుర్తి వెంకటేశ్వర్ రావు గారు కాంగ్రెసు పతాకము ఎగురవేసిరి. సభకు శ్రీ వెంకటేశ్వర్ రావుగారు అధ్యక్షత వహించిరి. సభలో శ్రీయుతులు జనార్దన్‌రావు, మధుసూదన్‌రెడ్డి, ఎం. రామచంద్రయ్య శర్మ బి.ఎం- శర్మగారలు ఉపన్యసించిరి. తర్వాత ఏనుమాములదిరి. రామచంద్రయ్య దళముచే బుర్రకథ చెప్పబడెను.

కట్టమంచి భూదాన

సామూహిక సదయాత్ర

హైదరాబాద్, అక్టో 26

[illegible] తాలూకాలో [illegible] సామూహిక సదయాత్రలో శ్రీయుతులు ఉమ్మెర్తల శేషవరావు, గామోజి మాణిక్యరావు, పల్లెర్ల సూర్యనారాయణరావు, రాంకిషన్‌రావు, ఇస్మాయిల్‌గార్లు ఒక దళంగా మూర్నాలపాల్కూరలో సదయాత్రకావిచ్చిరి. వారు మూర్నాల, పెంగంపల్లి, జల్లెళ్ళ, రాయదుర్గ, కువ్వగండ్ల, ఇప్పపహాడ్, పెద్దాపురం గ్రామాలు తిరిగిరి. మూడురోజులలో సుమారు నాలుగువందల ఎకరములభూమిలభ్యమయినది. రాయదుర్గగ్రామస్థులు తమ గ్రామంలో భూమిహీనులు ఎవ్వరూ వుండరాదని సంకల్పంచేసుకొనిరి. తమర్యటనలో యాత్రై భూమిహీన కుటుంబాలకు భూమి ఇప్పించబడెను గ్రామస్థుల ప్రతిగ్రామములో పాదయాత్రాదళమునకు అత్యుత్సాహముతో స్వాగతమిచ్చిరి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోగా నుబ్బారావుగారు మొన్న హైదరాబాద్ వచ్చారు. ఆయన రాజ్ భవన్‌లో అతిథిగృహంలోనుండినారు

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్ళు)

ఆదివారం, అక్టోబరు 28

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 (తె. వా), 7-15 కార్యక్రమ వివరణ, కర్ణాటక సంగీత పాఠం 7-30 కీర్తనలు 7.45 క. వా, 8 00 ఆం- వా, 8-15 హిం. వా, 8.30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 లీలా పాత్రికర్: భజన్ 8 55 ప్రగతి నివేదిక (హిందీ) 9 00 ఆహ్వాచ్చే పిల్లల కార్యక్రమము (హిందీ, ఉర్దూ) 9-45 బాలవినోదం, ప్రఖ్యాత భారతీయ ఆటగాళ్ళు: క్రికెట్‌లో ప్రవనం గడు, వెంకటేష్ విద్యాభ్యాసం పాన్య జాటిక, పునరుక్త గాథలు, మొద్దబ్బాయి దయుత (రి), అరణ్య లోకము: రెండు చిలుకలు కథ, మీ కథలు, ఉత్తరాలు 10 30 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ 11-00 ఎన్. అంజయ్య: తబ్లా జుగల్‌బాంది 11-15 ఇండియా భాషియా, గీత్, భజన్ 11-30 నేటి వినోద కార్యక్రమము, కలియని పట్టాలు నాటిక, రచన: ఆరుద్ర, బుల్లిహాస్యాయి కథానిక రచన: ఎమ్. ఆనందలక్ష్మి 12-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఫిల్మిగానే (రి) 12-50 మ. వా, 1-00 కమలాబాయ్ పోత్దార్: ఖయాల్ 1-30 గేయనీ రాజ సం. (రి) 1.50 కె. వా, 2 00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 మైయిద్ ఉస్మాన్: [illegible] 5-40 స్థానిక ప్రకటనలు 5-45 కమలాబాయ్ పోత్దార్, ఖయాల్ 6-00 మరాటీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ, ఉత్తర గోగ్రహణము విధానాటకం 7-00 కె- వా, 7-15 గ్రామసీమ, గీతావళి, వాతావరణ నూదన 7-30 సంగీత సమ్మేళనము శాకైకుడి సాంబశివఅయ్యర్: వీణ (మద్రాస్ నుండి రిలే) 8-30 ప్రస్తుత విశేషము: ఢిల్లీ నుండి ఆంగ్ల ప్రసంగం రిలే. 8-45 గీతమంజరి (ఎ. రి.) 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి 'శకుంతలకథ' వ్యాస, కాళిదాస, నన్నయల రచనా సాదృశ్యము ప్రసంగము 9 45 ఇండియా భాషియా: గీత్ 10-00 ఎన్. అంజయ్య: తబ్లా జుగల్‌బాంది 10-15 అబ్దుల్ అజీజ్, తు మ్రీ బిలాస్ ఖాన్ 10-30 ప్రసార సమాప్తి.

పోర్టుఫోలియోలేని కేంద్ర మంత్రి

శ్రీ వి-కె- కృష్ణమేనన్ నవంబర్ 4వ తేదీ సాయంత్రం 5-30 గం॥ లకు విశ్వవిద్యాలయ ఉద్యానవనంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తారు.

ఉత్కృష్ట వృత్తియే నిజమైన వైభవము

ప్రభాత్

* స్టవులు * లాంతర్లు * బోలాంతర్లు * మెంటల్లు

ప్రభాత్ ప్రొడక్ట్స్ కంపెని.
నోబుల్ చెంబర్స్, పార్సిబజార్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి.

దిహైదరాబాదు స్టేట్ బ్యాంకు
పేరు మార్పు
దిస్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్
ఇకనుండి మీ బ్యాంకింగు అవసరములను దీర్చుచుండును
బల్‌వంత్ సింగ్
మ్యానేజింగ్ డైరెక్టర్

దీపావళికి మీకు కావలసిన దుస్తులకు
దయ చేయండి
నీలకంఠం నరసింలు
క్లాత్ మర్చంట్, సుల్తాన్‌బజార్
(కోఠిదగ్గర) హైదరాబాద్-(ద) ఫోన్: 4907.
సిల్కు, జార్జెట్, క్రేప్, నూలు చీరెల
(5 గం॥ నుండి 9 గం॥ వరకు)
లో నవీనరకముల గొప్పస్టాకునుండి మీఅభిరుచికి తగినవి ఎన్నుకొనుడు మరియు బెడ్ షీటులు తోవతులు విన్నిక్లాత్ సూటింగ్స్ & షర్టింగ్స్
A. A.

6 వ వారము
రాజ్ కపూర్ వారి
"జాగ్‌తే రహో"
నటీనటులు: రాజ్ కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారీసన్యాల్, నెమో, మోతిలాల్.
దిల్‌షాద్ హైద్రాబాద్.
(Cjma) నవయుగ రిలీజ్.

7 వ వారము
నవకేతన్ వారి 'ఫన్‌తూష్'
తారాగణం:- దేవానంద్, శీలారమణి, కుమ్ కుమ్.
అశోక్ మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
అన్ని ఆటలు క్కిక్కిరిసి పోవుచున్నవి. కృష్ణకుమారి పాత్రపోషణ అద్భుతముగా నిర్వహించినది. జగ్గయ్య తన పూర్వపు నటన చక్కగా చేయగలిగెను.
జోయా పిక్చర్స్
బాలసన్యాసమ్మ కథ
(తెలుగు)
నటవర్గము: కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, సురభి బాలసరస్వతి,
ఒకే పర్యాయము: రాజేశ్వర్ రాహత్ కమల్ మార్కండేయ
సికింద్రాబాద్. హైద్రాబాద్. హైద్రాబాద్. వరంగల్
గమనిక:- అన్ని థియేటరులలో మ్యాటినీ నడుయనులు మార్చబడిన విషయము ప్రేక్షకులు గమనించవలెను.
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు. నేడు 3 ఆటలు. సా॥ 2-30, 6-0 అండ్ 9-30
Cima (పూర్ణారిలీజ్)

ఈ రోడ్డు గుర్తు ఏమి తెలుపుతుంది?
రోడ్డు కలిసే బాట.
అదే విధముగ, ద్వివిధ రక్షణయిచ్చే మోబిలాయిల్ రెట్టింపు శుభ్రపరచే గుణము కలది. అయిగుదల నుండి ఇంజనుకు రెట్టింపు రక్షణ యిస్తుందని ఈ రిమ్నము హామీస్తుంది.
Mobiloil
ద్వివిధ రక్షణయిచ్చే
మోబిలాయిల్
స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది. కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)
V. 2804

MASTHANA DURBAR BATHI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA
మీ యిల్లు అంతా కాశాపూల సువాసన కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
సూర్ ఐ. అగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.

పరిశుభ్రముగా ఆరోగ్యవంతమైన దంతములు
"ఫరూకి దంత చూర్ణము"
★ మీ దంతములను పరిశుభ్రముగాను తెల్లగాను ఉంచును.
★ క్షీణదశనుండి రక్షించును.
★ చెడుగాలిని పారద్రోలును.
★ దంతపు కుళ్ళును కాపాడును.
అనేకఓషధులనుండి రసాయనపద్ధతులపై తయారుచేయబడినది
ప్రతిచోట అమ్మబడును. 0-8-0, 0-5-0.
జిందా తిలిస్మాత్ వారి తయారు
(Universal)

సోషలిస్టు పార్టీ ఎన్నికల విధానం

ఒక సమర్థన

అఖిల భారత సోషలిస్టు పార్టీ ఎన్నికల విధానం కొంతమంది ఆలోచనా పరులలో సందేహాలకు కారణమైనది. సోషలిస్టు పార్టీ ప్రజా సోషలిస్టు పార్టీతో విడిపోయి స్వతంత్ర పార్టీగా అస్తిత్వంలోకివచ్చి ఇంకా ఏడాది గడువలేదు. అయినా బీహారులో నడుపుతున్న శాసనోల్లంఘనోద్యమంవల్లనైతేనేమి, ఉత్తర ప్రదేశ్‌లోనడిపి విజయం పొందిన నీటిపన్ను తగ్గింపు పోరాటంవల్లనైతేనేమి లేక హైదరాబాదులో నడుపుతున్న కార్నికోద్యమంలేక గాయిరాన్ (బంజరు) భూములసాధనకొరకు జరుపుతున్న పోరాటాలవల్లనైతేనేమి ఈ పార్టీ మున్నందు. కాంగ్రెసుకు బలమైన ప్రతిపక్షంగా రూపొందగలదన్న విశ్వాసం సంపాదించుకోగలిగింది. సుమారు 67,000 ప్రాథమిక సభ్యత్వం దేశం అన్ని రాష్ట్రాల్లోను కలిగిఉన్నట్టువంటి పార్టీగనక అన్ని సీట్లకూ అభ్యర్థులను నిలబెడా? నిలబడున్నా నిర్ణయించుకొనే ఎన్నికల విధానం సిద్ధాంతరీత్యాను, వ్యవహారరీత్యాను దేశ రాజకీయాలలోచనపైన కొంత ప్రభావం పడకతప్పదు.

ఇటీవల అ. భా. సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బిపిన్ పాల్ దాస్ పార్టీ విచారణపత్రంలో మాట్లాడుతూ కాంగ్రెసు, కమ్యూనిస్టు, కమ్యూనిస్టు (కులతత్వ మూలాలు) పార్టీలలో పాత్రుత్వనక్తి రాజేంద్రి అయితే యావచ్ఛాక్తి గర్తింపులేని చిల్లరమల్లర గ్రూపులు, స్వతంత్ర వ్యక్తులను గురించి మాత్రంపార్టీ ఆలోచించవచ్చునని అన్నారు. బాగపూర్ జాతీయ కమిటీ సమావేశం ఈ విషయమై ఇదమిత్థంగా తేల్చి నిర్ణయమేదీ తీసుకోలేదు. హైదరాబాద్‌లో జరుగనున్న జాతీయ కార్యవర్గం సమావేశంలో దీనిపైన ఆలోచన తిరిగికొనసాగించబడుతుంది. ప్రస్తుతం ఈ సమస్య ఇంకా పరిశీలనలోనే ఉన్నది.

కాంగ్రెసు లేక కమ్యూనిస్టు పార్టీల మూలా రాజకీయాలకు తట్టుకోలేక ఆయా పార్టీలలో తమ స్థానాలు పటిష్టం చేసుకోలేని అధికారాంక్షాపరులు తమ రాజకీయ అస్తిత్వంకొరకు తంటాలుపడే ప్రముఖులకు ఏ ప్రజా... పార్టీయో ఆలంబనంగా ఉపయోగపడవచ్చు.

ఏ నియోజకవర్గంలో కనీసం నూటికి ఒకరు చొప్పునైనా పార్టీ సభ్యులుంటారో ఆ నియోజక వర్గములో మాత్రమే సోషలిస్టుపార్టీ తన అభ్యర్థిని నిలబెడుతుంది. ఆ అభ్యర్థి కూడా సోషలిస్టు ఉద్యమంలో పాల్గొంటూ ఉండినవాడై వుండాలి. ప్రతి నియోజక వర్గంలోనూ సోషలిస్టుపార్టీ తన పక్షాన ఎవరికో ఒకరిని అభ్యర్థిగా నిలుప బెట్టాలని ఉబలాటపడడంలేదు. అయితే సోషలిస్టు ఓటర్లున్నూ అభ్యర్థిలేని నియోజకవర్గంలో ఆ ఓటర్లు ఏంచేయాలి? పార్టీ వారికిచ్చే ఆదేశం ఏమిటి? ఇది చాలా ముఖ్యమైనప్రశ్న. ఇటువంటి పరిస్థితిలో సోషలిస్టు పార్టీ విశ్వాసపాత్రులైన ఓటర్లకు స్పష్టమైన మార్గదర్శనం అవసరమవుతుంది.

ఈసమస్యకున భారత దేశములోనే కాదు. ఇంగ్లాండులోకూడా తరుచుగా వస్తూవుంటుంది. కన్సర్వేటివ్‌కూ, లిబరల్‌కు నూటిపోటీ జరిగినప్పుడు లేబర్ ఓటర్లముందు ఇదే సమస్య వచ్చిపడుతుంది. ఈ సమస్య స్పష్టమైన మార్గంలో అర్థంచేసుకొనవలసిన అవసరం ఉన్నది.

ఓటరు తన ఆశయాలను అనుసరించి నడుచుకొనే అభ్యర్థిని మాత్రమే ఎన్నుకొంటాడు. అతని ఆశయాలకు భిన్నంగా ప్రవర్తించే పార్టీల అభ్యర్థులనుగురించి అతను ఆలోచించడు. వ్యక్తుల యందితనం విశ్వాసం వారు కనబరచే రాజకీయ సిద్ధాంతాలు, ఆచరించే కార్యక్రమంద్వారా మాత్రమే నిర్ణయించబడుతుంది. కాబట్టి రాజకీయ సిద్ధాంతాలుకాక కేవలం యందితనం ప్రాతిపదికపైన ఎన్నికల నీతిని ఆధారపరచడం అవివేకమే అవుతుంది. కాబట్టి కొన్ని పరిస్థితులలో సోషలిస్టు ఓటరు తన ఓటును వినియోగించకతప్పవచ్చు. ఇటువంటి ప్రత్యేక పరిస్థితులలో ఓటరు తన ఓటుహక్కును వినియోగించకపోవటం తప్పేమీ కాబోదు. ఈ పరిస్థితి తప్పేయౌర్గం ఏదైనా ఉందా అంటే లేకపోలేదు. స్వతంత్ర అభ్యర్థులు లేక చిల్లర గ్రూపులు ఏదైనా ఉన్నట్లయితే వాటిని బలపరచవచ్చును. కాని అది కూడా కొన్ని పరిస్థితులపైన జరుగవలసి ఉంటుంది. ఆ వ్యక్తి లేక ఆ గ్రూపు సోషలిస్టుపార్టీ లెజిస్లేటివ్ పార్టీలో కలిసిఉండాలి. లెజిస్లేటివ్ కార్యాచరణలోనైనా విభేదం లేనట్లయితే అటువంటి వ్యక్తులతోనూ, గ్రూపులతోనూ విభేదరంగం నిర్మించడంలో అర్థంలేదు.

మాటవరసకు ఆంధ్రదేశంలో కొందరు స్వతంత్రులు- విభిన్నప్రజా ఉద్యమంవారున్నారనుకోండి- ఇటువంటి వ్యక్తులు, గ్రూపులతో పార్టీ పొత్తు పెట్టుకోవచ్చును- కాని లెజిస్లేటివ్ కార్యాచరణలో వీరు పార్టీలో కలిసి ఉండవలసిందనే పరతుపైన మాత్రమే ఈ విభిన్నత సాధ్యం కాగలుగుతుంది.

ఈనాడు దేశంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, కమ్యూనలిస్టు శక్తులవల్ల విసిగి విలవత్తరమైన తృతీయ దళిత శక్తిని నిర్మాణం చేయాలని కోరుతున్న వ్యక్తులు, వర్గాలుఉన్నాయి. వీరందరిని సమీకరించవలసిందే పార్టీ స్వతంత్రంగా పోటీచేయడంతోపాటు ఇటువంటి విస్తృత పాతిపదికపైన బలవత్తరమైన తృతీయశక్తిని రూపొందించడానికి ప్రయత్నించడం అవసరం.

శ్రీ సంతపురి రఘువీరరావు,

విమానంప్రేలి నల్గురి మృతి

లేక్ ఛార్లెస్ (లూసియానా), అక్టో 26

లేక్ ఛార్లెస్‌నుండి సూ సిటీకు బయలుదేరబోతున్న అమెరికన్ బి-27 విమానం ప్రమాదశాత్తు ప్రేలిపోయి అందున్న నలుగురూ చనిపోయారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేదం

ప్రధాన వైద్యంగా రూపొందాలని అభ్యర్థన

విజయవాడ, అక్టో 26

ఆంధ్రాయుర్వేద వైద్యశుంఠుల ప్రధానకార్యదర్శి శ్రీ ఉరిటి కవిరాజమోహన్ యిలావాగ్రస్తున్నారు:

"భారత దేశానికి ప్రధానవైద్యమయిన ఆయుర్వేదం పరపరిపాలనలో మరుగునబడుతూ క్షీణదశకు వచ్చింది. ప్రభుత్వసహాయం ఇతర వైద్యమున కుండుటవల్లనే ప్రజలు తమ భారత ప్రాచీన వైద్యమందు మనసు మరలించుకొంటూ వచ్చారు. గాని భారతీయులకు ఆయుర్వేదం యందు అభిమానం లేకపోలేదు. ప్రభుత్వఆదరణతో యేకళ అభివృద్ధిపొందలేదన్నసత్యం ఆయుర్వేదవిషయంలో స్పష్టమైంది- ఎవ్వరు ఎట్టి ప్రత్యేకసహాయము లభించకపోయినా గ్రామాలలోని ప్రజా సహాయం లభిస్తున్నందున నిరాదరణకులైన ఆయుర్వేద వైద్యులు, ప్రజారోగ్యము సంరక్షించుటయే ప్రధానఆశయముగా పెట్టుకొని అర్థ ఆకలితో జీవిస్తూవచ్చారు- ఆంధ్రప్రదేశ్‌లో ముప్పదివేలకు మించిన గ్రామాలుఉన్నవి- సలభయిలేకుండ మించినవైద్యులున్నారు- వీరందరు ఆయుర్వేదభక్తులు- జీర్ణించిన ఆయుర్వేదమును ప్రజారంజక మొనరించుటయే ప్రధానకర్తవ్యం భావించారు- అందుచేత ఎట్టికష్టాలకు తెగుదీసుకు ఆయుర్వేదము నుద్ధరిస్తూ వచ్చారు- శాస్త్రాత్యుల పాలనలో దేశమంతటా మతప్రచారము చేస్తూ వచ్చారు- ప్రజలనాకర్షించుటకు అనుగుణముగా "వైద్యం, విద్య" రెండు వజ్రాయుధములు ధరించి గ్రామప్రజలలో నవీన వైద్యవ్యామోహం కలిగించారు- అకారణంగా ఆయుర్వేదం మరింత దెబ్బతిన్నది- ఆయుర్వేదవైద్యులు తిండికే దూరమయిపోయారు- అందుచేతనొందరు ఆయుర్వేదవైద్యులైనా అన్యవైద్యవృత్తిని అవలంబించారనే అపవాదు తప్పలేదు- ఇట్టి దుస్థితి తొలగించుటకే 1917లో పండిత డి- గోపాలాచార్యులు మహనీయులు ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి స్థాపించారు- వైద్యులందరు నిర్మాణాత్మకంగా జీవించుటకు కృషిచేస్తూవచ్చారు- మండలిస్థాపించినది మొదలుగా నేటివరకు ఉద్యమం ఫలప్రదమవుచేసికొంటూ వచ్చారు- నేటికి ఆంధ్రప్రభుత్వంగుర్తించింది- ఆయుర్వేద చట్టముచేయబడింది ఆంధ్రలో ఆరోగ్యశాఖామాత్యులైన శ్రీ కళా వెంకటరావుగారు చట్ట నిర్మాణంలో గొప్ప ఔదార్యాన్ని ప్రకటించారు- ఇట్టి నిర్మాణాత్మకమయిన చట్టంద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేదం దినదినాభి వృద్ధి చెంది ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన వైద్యస్థాయికి రాగలదని ఆశించుచున్నాము- ఇట్టి ఉన్నతస్థాయికి ఆయుర్వేద వైద్యులందరు ఐకమత్యంతో యేకైక ప్రణాళికతో విస్పష్టమయిన కార్యక్రమములో యేకైక సంఘంగా రూపొందగలరని వాంఛించుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ శుభసమయమునందు తొలకు లకు శుభాకాంక్షలు ఆంధ్ర దేశంలోని ఆయుర్వేద వైద్యులందరి తరపున శుభాకాంక్షలు నమర్పించుచున్నాను- ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలను ప్రభుత్వమును శ్రీ ధన్వంతరిదేవుడు ఆయురారోగ్య భాగ్యములనుప్రసాదించి రక్షించుగాక యని అర్థించుచున్నాను-

---

యు. పి. లో కాల్పులు

లక్నో, అక్టో 26

1951 నుండి యు పి పరకు యు-పి-లో 31 సార్లు పోలీసుకాల్పులు జరిగాయి- 31 మంది చనిపోయారు వీటిలో నాల్గుకాల్పులు అక్రమమని నిర్ధారింప బడ్డాయి- బాధ్యులపై చర్యలు తీసుకోబడ్డాయి కూడా-

యు-పి- విధానసభలో నేడీసమాచారం వెల్లడింపబడింది.

.....

బిహార్‌లో దేశీయ వైద్యానికి ప్రత్యేకశాఖ

పాట్నా, అక్టో 26

బిహార్ ప్రభుత్వం దేశీయవైద్య విధానాలకుగాను రు 2,951 ఖర్చుతో ఒక ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటుచేయ నిశ్చయించింది-

టీచర్ల ప్రావిడెంట్ నిధి

ప్రభుత్వపు చెల్లింపు వాటా హెచ్చింపు

హైదరాబాద్, అక్టో 26

ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల ప్రావిడెంట్ నిధికి ప్రభుత్వం యిచ్చేవాటాను రూపాయికి 3 పైసలనుండి ఆరుపైసలకు పెంచుతూ హైదరాబాద్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ నిర్ణయం 1956 ఏప్రిల్ 1 నుండి అమలోకి వచ్చినట్లే.

టీచర్లు స్వయంగా జీతంలోనుండి రూపాయికి అణా ప్రావిడెంట్ ఫండ్‌కు ఇవ్వాలి. ఈ స్కీమువల్ల రాష్ట్రంలోని 300 ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలలో 3 వేల వర్కింగ్ టీచర్లకు లాభం కలుగగలదు.

తెలుసుకొండి

1. వివిధ రాష్ట్రాలలో 20 కన్నూ బ్రా గాంధీస్మారకనిధి కేంద్రాలలో 909 మంది అభ్యర్థినులు ప్రస్తుతం గ్రామ సేవికలుగా ఏడాది పాటు శిక్షణ పొందుతున్నారు-

2. ఈఏడు మేలో పెలకొల్పబడిన పశ్చిమభుత్వ వాణిజ్య సంస్థ మొదటి రెండేళ్లలో 15కోట్ల 30 లక్షల రూ. ఖరీదుచేసే వస్తువుల ఎగుమతి దిగుమతుల నిమిత్తం కాంట్రాక్టులు వ్రాసుకుంది.

3. కేంద్ర సాంఘిక సంక్షేమ మండలివారి అధ్యక్షాన దేశములో ప్రస్తుతం 321 గ్రామీణ సంక్షేమకేంద్రాలు అమలుజరుపబడుతున్నాయి.

4. 1953 అక్టోబరులో ప్రారంభించిన మహిళల పొదుపు ఉద్యమం క్రింద 1956 ఆగస్టు 10వ తేదీవరకు మొత్తం వాలుగుకోట్ల 27 లక్షల 8వేల రూపాయలు పోగైనది.

5. గంధక ద్రావకం ఉత్పత్తి 1946లో 60,000 టన్నులనుండి 1955లో 1,65,000 టన్నులకు పెరిగినది.

6. 1955-56[illegible] పశ్చిమ 19 కం[illegible] పశ్చిమ పెట్టబడినవి. [illegible] పెట్టిన రు[illegible] కొత్త ఇంజనీరింగ్ 633 ఇంజనీరు పాఠశాలలు పశ్చిమ పెట్టబడినవి.

ఆమరణ నిరశన దీక్ష

హైదరాబాద్, అక్టో 26

రిటైరైంది చేయబడిన టీచర్ల సంస్థ పక్షాన ప్రాంతీయ భాషా పరీక్షల్లో ఉత్తీర్ణులు కానందున తొలగించివేయబడిన టీచర్ల పట్ల సానుభూతిగా రిటైరైంచిమెంటును నిరసిస్తూ సంస్థ అధ్యక్షుడు శ్రీగిరిధారీప్రసాదు భట్నాగర్ 29వ తేదీనుండి ఆమరణ నిరశన దీక్ష పూనుకొనారట.

తమిళ అరుసుకజగం ఉద్యమ ఉపసంహరణ

మద్రాసు, అక్టోబర్ 26

మద్రాసు-ఆంధ్ర సరిహద్దు వివాదాలను తరిష్కరించడానికి తక్షణమే సరిహద్దు కమీషన్ నియామకాన్ని కోరుతూ సత్యాగ్రహం ప్రారంభించిన తమిళ అరుసుకజగం తన ఉద్యమాన్ని నిన్నటినుంచి ఉపసంహరించుకుంది.

రోటరీ క్లబ్ స్కాలర్ షిప్పులు

హైదరాబాదు, అక్టో 26

హైదరాబాద్ రోటరీ క్లబ్‌వారు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ కళాశాలలలో చదువుతున్న 9 మంది విద్యార్థులకు మొత్తం రు. 250 విలువగల స్కాలర్ షిప్పులను మంజూరుచేసింది.

ఈ స్కాలర్ షిప్పులు రెండు సంవత్సరాల పరిమితి గలవి.

తిరుమల తిరుపతి దేవస్థానం

సమాచార శాఖ అధ్యక్షాన శ్రీ వి. ఎస్. నారాయణరావుగారు 27 వ తేదీ సాయింత్రం 6 గంటలకు శ్రీనివాస కాలాజీ భవనంలో భీష్మార్జున గర్వభంగం హరికథా కాలక్షేపం జరుపుతారు.

హయిద్రాబాద్ నగర కాంగ్రెస్ కమిటీవారు 30 వ తేదీ సాయంత్రం 5-30 లకు గాంధీభవన్‌లో సమావేశమవుతున్న హైదరాబాదు మంత్రివర్గానికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.

రేడియో సంగీత సమ్మేళనం

అక్టోబర్ 28 న మద్రాసు గవర్నరుచే ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టోబర్ 26

కర్నాటక సంగీతంలో నిర్వహించబడుతున్న రేడియో సంగీతసమ్మేళనానికి 1956 అక్టోబరు 28న సాయంత్రం 3 గంటలకు మద్రాసు గవర్నరు శ్రీశ్రీ ప్రకాశ అన్నామలై మండిరంలో ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ప్రారంభోత్సవ సందర్భములో శ్రీఅలైకుడి రామానుజ అయ్యంగార్ గాత్రపాట ఏర్పాటు చేయబడింది. శ్రీ కె. ఎస్. వెంకటరామయ్య-ఫిడేలు, శ్రీపాలఘాట్ మణి అయ్యర్ మృదంగం వాయిస్తారు. హిందూస్థానీ సంగీతంలో రేడియో సంగీత సమ్మేళనానికి అక్టోబరు 27 వ తేదీన న్యూఢిల్లీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆల్ ఇండియా రేడియో వారు ఏర్పాటుచేస్తున్న జాతీయ సంగీత సమ్మేళనం మద్రాసులో అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకూ జరుగుతుంది. శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం (అంత్య సంగీతం) హరికథాకాలక్షేపాలు, అన్నికలసి 32 ప్రత్యేక కార్యక్రమాలు యీసమ్మేళనం సందర్భములో ఏర్పాటుచేయబడ్డాయి. మామూలు రోజులలో ఉదయం 7-30 నుంచి 9 వరకూ, సాయంత్రం 6-15 నుంచి 7-15 వరకూ, రాత్రి 7-30 నుంచి 9 వరకూ, తిరిగి 9-30 నుంచి రాత్రి 11 వరకూ, ఆదివారం, యితర సెలవు రోజులలో అదనంగా మధ్యాహ్నం 2-15 నుంచి 4 గంటలవరకూ కార్యక్రమాలు జరుగుతాయి.

ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసులు అరియకుడి రామానుజఅయ్యంగార్, ఎం. ఎం. దండపాణి, దేశికర్, టి. యన్. శాలసుబ్రహ్మణ్యం, అలమూరు సోదరులు, మధురమణిఅయ్యర్ డి. బృంద, డి. ముక్త, మహారాజపురం విశ్వనాథ అయ్యర్, చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్ళై, కె. బి. సుందరాంబాళ్, యమ్. యల్. వసంతకుమారి యీ కార్యక్రమంలో పాల్గొంటారు.

ప్రముఖ వంత్రి సంగీత ప్రవీణులు కరైకుడి సాంబశివ అయ్యర్, మైసూరు వి. దొరైస్వామి అయ్యంగార్, కె యస్. నారాయణస్వామి, ద్వారం వెంకటస్వామి నాయుడు, టి. ఆర్. మహాలింగంపూట్, పి ఎస్ వీరుస్వామిపిళ్లై బృందం, టి. ఎస్. రాజరత్నం పిళ్ళై బృందం సాగన్వరం కార్యక్రమాలుంటాయి.

కుంభకోణం రాజమాణిక్యంపిళ్లై కె.ఎస్. వెంకట్రాయుయ్య, మైసూరు టి. చౌడయ్య, తిరువేలంగాడు, సుందరేశ అయ్యర్, లాల్‌గుడిజయరామన్, మాయవరం గోవిందరాజపిళ్ళై, పాలఘాట్ టి యస్. మణి అయ్యర్, సి యస్. మార్గభూషణి, పాలఘాట్ రఘు, కంజీపురం రామ్‌దాస్‌రావుకదిరులు పైకార్యక్రమాలకు ప్రక్క వాద్యాలు వాయిస్తారు.

అక్టోబరు 29 న శ్రీమతి గిరిజాదేవి హిందూస్థానీ గాత్రపాట, నవంబరు 1 వ తేదీన ముస్తాన్ అలీఖాన్ సితార్ వాద్యం ఏర్పాటు చేయబడ్డాయి. ప్రముఖ వేణువిద్వాంసులు కాలా, నటరాజులయిన టి సూర్యకుమారి, ఎ పి కోదండ, ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎం. ఎస్. రాజాగారల్లపాటలు, టి. అన్నాస్వామి భాగవతార్ హరికథా కాలక్షేపం జరుగుతాయి.

ఈ 22 పాను 15 కార్యక్రమాలు అన్నామలై మండిరం, శ్రీశ్రీనివాస శాస్త్రి హాలు లేక ప్రకాశమండపంలో ఏదోఒకచోట ప్రత్యేక ఆహ్వానుల సమక్షంలో జరుగుతాయి.

ఈ కార్యక్రమాల సందర్భంలో, మద్రాసు రేడియో కేంద్రంప్రసార వేళలు ఉదయం 9 గంటలవరకూ నవంబరు 2 వ 9-45 వరకూ రాత్రిళ్ళు 11 గంటలవరకూ పొడిగించబడ్డాయి.

కర్నాటక, హిందూస్థానీ సంగీత అంతిమ పోటీలలో పాల్గొనే వారికి న్యూఢిల్లీలో ప్రత్యేక సమ్మేళనశాలలో జరుగుతుంది యివ్వబడతాయి. ఈ సమావేశం విశేషాలు, హిందూస్థానీ సంగీత సమ్మేళనానికి రాష్ట్రపతి పారితోషికోత్సవ విశేషాలు అక్టోబరు 27 వ రాత్రి 9 30 గంటలకు ప్రసారం చేయబడతాయి.

పై కార్యక్రమాలలో కొన్నింటికి హాజరు కాదల్చిన శ్రోతలు మద్రాసు రేడియో స్టేషను డైరెక్టరు కు వ్రాయాలి. సీట్లు పరిమితంగా ఖాళీ

అల్జీరియాకు ఈజిప్టు సహాయం

చర్చించాలని ఐక్యరాజ్య సమితికి ఫ్రాన్స్ అభ్యర్థన

న్యూయార్క్, అక్టోబర్ 26

ఐక్యరాజ్య సమితిలోని ఫ్రెంచి ప్రతినిధివర్గం నిన్న కార్యదర్శి హమ్మర్‌షోల్డ్‌కు కలిసింది. ఫ్రెంచి శాశ్వత ప్రతినిధి బెర్నార్డు కార్నెట్ గెంట్లీ అల్జీరియాలోని విప్లవకారులకు ఈజిప్టు ప్రభుత్వ సైనిక సహాయాన్ని గూర్చి ఐక్యరాజ్యసమితి చర్చించాలని ఒక అభ్యర్థన కావించారు.

ఒకవిదేశం ఫ్రెంచి అంతరంగిక విషయాల్లో జోక్యం కల్పించుకున్నట్లు ఫ్రెంచి ప్రతినిధివర్గం ఆరోపించింది.

అఖిల హైదరాబాదు చాత్తాద వైష్ణవ సంఘం

సికింద్రాబాద్, అక్టో 26

చతుర్థ వార్షికోత్సవముసికింద్రాబాదు మోండాబజారు ధర్మశాల యందు 10 నగరముల ప్రాథమిక సభ్యులు, వరంగల్లు, మెదక్, నిజామాబాదు జిల్లాల అనుబంధ సంస్థల ప్రతినిధులున్న మహాబూబ్ నగర్, సిద్ధిపేటలయందలి సభ్యులతో జరిగినది. ప్రార్థన పలికిన తర్వాత డాక్టరు బూర్గుల రామకృష్ణారావు, గారు కేరళ గవర్నరు పదవికి, కుమారి పద్మజా నాయుడు పశ్చిమ బెంగాల్ గవర్నరు పదవికి నియమించబడినందులకు అభినందనములు తెలుపబడినవి.

సంఘ కార్యదర్శి నివేదికలు, సంఘము, మహిళ, వసతి గృహము, భవననిర్మాణ నిధులలెక్కలు నివేదింపగా సభ్యులు పరస్పర సామోదము తెలిపిరి.

ఎన్నికలకమిటి సభ్యులచే పరిశీలించి ఆమోదము బడిసిన అభ్యర్థి పత్రములను కమిటి అధ్యక్షులు శ్రీ జి- రంగస్వామిగారు సభ్యులకు చదివి వినిపించిరి.

వీరిని ఎన్నుకొనవారు ఎన్నుకోబడిరి.

అధ్యక్షుడు నెల్లూరి రామమూర్తి, ఉపాధ్యక్షుడు ఎన్- నర్సయ్య, కార్యదర్శి టి- లక్ష్మీనరసింహం, సంయుక్త కార్యదర్శి టి- ఆంజనేయులు, కోశాధ్యక్షుడు పై- వెంకయ్యగార్లు- కార్యనిర్వాహక వర్గము

శ్రీ ఎన్. హనుమంతరావు, వి- యాదగిరి, ఎన్- బి- వేణుగోపాలు, జి- శేషాద్రి, జి- వెంకటాద్రి, ఎన్- ఆర్- శ్రీనివాసులు, ఎన్- ఎన్- స్వామి, కె- అడవయ్య, ఎన్- ఎన్ శ్రీనివాసులు, టి- దక్షిణామూర్తి- సూతవాధ్యక్షుడు సభికుల సహకారములు కోరుచు తీర్మానించిరి-

---

రాష్ట్రపతి రాజధానికి ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న మధ్యాహ్నం విమానంలో నేపాల్ పర్యటన ముగించుకొని రాజధాని నగరం చేరుకున్నారు. ప్రధాని నెహ్రూ కేంద్రమంత్రులు, రాయబారోద్యోగులు, సైనికాధికారులు పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘనస్వాగత మిచ్చారు.

డంబల్ల సౌభ్యమైనంతవరకు ఎక్కువమందికి ప్రవేశం కల్పించడానికి ప్రయత్నం చేయబడుతుంది-

ప్రకటన

చేనేత వస్త్రాలు చిల్లర అమ్మకములపై ప్రత్యేక రిబేటు

1956 అక్టోబరు 20 వ తేదీ మొదలు నవంబరు 2 వ తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) దీపావళి సీజన్‌లో పారిశ్రమిక చేనేత పనివారల సహకార సంఘముల యొక్క, హైదరాబాదు చేనేత పనివారల కేంద్ర సహకార సంఘము యొక్క, ప్రభుత్వ కుటీరపరిశ్రమల యొక్క విక్రయశాలలు అమ్మబడ్డ వస్త్రములపై చిల్లర అమ్మకములన్నిటి పై రూపాయి ఒక్కంటికి ఒకటిన్నర అణా గా రూపాయకు రెండణాల చొప్పున ప్రత్యేకరిబేటు ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. రిబేటువర్తకం యొక్క మిగిలిన షరతులన్నీ యథాప్రకారంగానే వుంటాయి. ఈ ప్రత్యేక రిబేటు టోకు అమ్మకములకు వర్తించదు. ప్రత్యేకంగా ఇవ్వబడిన ఈ అవకాశమును వినియోగదారులు ప్రజలు ఉపయోగించుకుంటారనీ, హైదరాబాదు సికింద్రాబాదులలోని హైదరాబాదు చేనేత పనివారల కేంద్ర సహకారసంఘము యొక్క విక్రయశాలలలోను, హైదరాబాదు, వరంగల్లు జిల్లాలోని ప్రభుత్వ కుటీరపరిశ్రమల విక్రయశాలలలోను, జిల్లాలలో చేనేతపనివారల సహకార సంఘముల యొక్క విక్రయశాలలలోను తమకు కావలసిన వస్త్రములను ఖరీదుచేసి తీసుకోగలరని ఆశించబడుతున్నది.

హైద్రాబాదు ప్రభుత్వ
వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టరుచే జారీచేయబడినది.

ఆందమైన పర్నిచర్- వెలకు తగిన వస్తువులు

2 రోజులు గొప్ప వేలం

1956 అక్టోబరు 28 & 29 ఆది, సోమవారములు నవీన పద్ధతుల మంచి డ్రాయింగ్‌రూమ్ డైనింగ్‌రూమ్ బెడ్‌రూమ్, ఆఫీసురూమ్ పర్నిచర్.

క్రోమియం పర్నిచర్ క్వార్వ్‌డ్ పర్నిచర్ అపురూపమైన చలవరాయి & కంచువిగ్రహములు ఫ్రెంచి మరియు ఫ్రెనీస్ పీసులు ఓస్‌లర్ చెండిలయర్స్ కార్పెట్లు డ్యూరీలు చిదు & పార్టీలసెట్లు కాఫి & పండ్లసెట్లు ఫ్రెంచి అద్దములు ఇస్తంబల్ మరియు కట్‌గ్లాస్ పీసులు ఎమ్. ఎస్. ఎస్. ఫ్రెంచి లేబిల్ గడియారములు రేడియో సెట్లు మరియు వేలాది ముఖ్యఅవసరమయిన అపురూప వస్తువులు.

1956 అక్టోబరు 27 వ తేదీ శనివారము తనిఖీచేసుకోవచ్చును.

అలీ బ్రదర్స్
గవర్నమెంట్ పబ్లిక్ ఆక్షనర్లు
ఫోన్: 5050.
మోజంజాహీమార్కెట్ సమీ
హైద్రాబాద్-(ద)

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతము, అద్భుతఘటము

జె. హెచ్. ఫిలిమ్స్

"కాలా-చోర్"

తా॥ చిత్రా, అమర్‌నాథ్, సుందర్, రణధీర్, కుమ్‌కుమ్.

స్టేట్ పిక్చర్ హౌస్ చిత్రా
హైద్రాబాద్. సైఫాబాద్. సికింద్రాబాద్.
(Trupix) సుందర్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

దేశాయ్ ఫిలిమ్స్

"ఆలంఆర"

తాజ్ మహల్ క్రిష్ణా మినర్వా
మల్లేపల్లి హైద్రాబాద్. సికింద్రాబాద్.
Trupix. గిరీష్ చిత్రా విడుదల.

---

6 వ మహత్తర వారము

మహత్తర ఆకర్షక సాంఘిక చిత్రము
చూచి ఆనందించండి.
కుటుంబములకు ఉత్తమ చిత్రము
నగరమున గలదు.

ఆనందా వారి

'మేలు కొలుపు'

(తెలుగు)

తారాగణం: జమున, జి.వరలక్ష్మి, శ్రీరాం, సి.యస్.ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు.

సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంటు సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

Trupix ఫ్రమియా రిలీజ్.

Edited, Printed & Published by N. Narotham Reddy M.A, at the Golkonda Publications Ltd, Hyderabad

హైదరాబాద్‌కు రాక

కవిరాజ్ పండిట్, దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి' ప్రసిద్ధ ప్రఖ్యాత నవరత్నకల్ప కనిపెట్టినవారు.

హైదరాబాద్ నందు ప్రతినెల 23 వ తేదీ

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్డు, ఫోన్: 55921 సంప్రతించు వేళలు:

ఉ॥ 9 30 నుండి మ॥12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటలవరకు వారిని కలసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

'నవరత్న కల్ప' వాడండి. రవలు, రత్నములు, ముత్యములు పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరాలాంటివి విలువగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనకు:

నరముల బలహీనత్వము, ఉబ్బసము, అతిమూత్రవ్యాధి, మతిమరుపు, నెత్తురు చెడిపోవుట, అజీర్ణ వ్యాధి, మొలలు, బోదకాళ్ళు, మొదలగునమస్తవ్యాధులకు అమోఘమైన ఔషధము. ఈ మందును ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు-

అన్నిక్యాంప్‌లు అడ్రసులకు మరియు ఉచిత విలేకరులకు వ్రాయండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City India
Grams: Navaratna.

మదీనా దర్బార్ బత్తి

నెం. 8.

దక్షిణభారతమున ప్రతి గృహములో ఉపయోగించ బడుచున్నవి ప్రతిచోట దొరుకును..

K. P.